24-6-57

సంపుటము 11, సంచిక 157

గోలకొండ పత్రిక

హైద్రాబాద్ సోమవారం 24 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు

100600

భారత ఉక్కు ఇంజనీర్లకు బ్రిటన్‌లో శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 23: బ్రిటన్‌లో శిక్షణ పొందటానికై 25 గురు భారత పట్టభద్రులు, ఇంజనీర్లు సెలెక్టు చేయబడి త్వరలో బ్రిటన్‌కు పంపబడుతున్నారు. పశ్చిమ బెంగాలులో దుర్గాపూర్ వద్ద బ్రిటిష్ పరములసంస్థ ఒకటి నిర్మించుతున్న ఉక్కు కర్మాగారంలో పని చేయటానికై వీరు ఈశిక్షణ పొందబోతున్నారు. వీరి శిక్షణ కంతటికీ అయ్యే ఖర్చును కొలంబో ప్రణాళిక భరించుతుంది. 13 బ్రిటిష్ కంపెనీలుగల ఒకసంస్థ, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాన్ని భారతప్రభుత్వంకొరకై నిర్మిస్తున్నది. ఈ నిర్మాణ కార్యక్రమం 1961 జులై 31 నాటికి పూర్తి కావలసి ఉంది. గత అక్టోబరులో భారత ప్రభుత్వంతో జరిగిన ఒక ఒప్పందంక్రింద ఇందుకు బ్రిటన్‌నుంచి 35 కోట్ల రూపాయల ఋణం ఇవ్వబడింది.

బౌద్ధమతాన్ని పుచ్చుకొన్న షెడ్యూల్డ్ క్యాస్టు

పూర్వసౌకర్యాల కోల్పోక తప్పదని స్పష్టీకరణ

పూనా, జూన్ 23. భారత రాజ్యాంగాన్ని అనుసరించి గుర్తింపబడిన షెడ్యూల్డ్ క్యాస్టువారి హక్కులు, వారికి ఇవ్వబడుతున్న సౌకర్యాలు బౌద్ధమతాన్ని వీరు అవలంబించుట వల్ల పొందజాలరన్న భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని కేంద్ర హోం మంత్రిత్వ కార్యదర్శి ఎ. బి. పాయ్ అఖిలభారత షెడ్యూల్డ్ క్యాస్టు ఫెడరేషన్ మహారాష్ట్ర యూనిటు అధ్యక్షులు బి. కె. గాయక్వాడ్‌కు తెలియపరచారు.

ఏదేశీ మారకానికై జనవరివరకూ వేచిఉండాలని శ్రీటి.టి.కె.

మందులవ్యాపారంలో మోసం కూడదు

తాము ప్రజారోగ్యానికి గార్డియన్లమన్నభావం వ్యాపారస్తుల్లో పెంపొందాలని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఉద్బోధ

హైద్రాబాద్, జూన్ 23

ప్రజారోగ్యానికి గార్డియన్లుగా వ్యవహరించవలసిన మందుల దుకాణాదారులు (కెమిస్టులు, డ్రగ్గిస్టులు) తమ వ్యాపార వ్యవహారాల్లో ఉన్న కాకర్యాలతో ప్రవర్తించాలిగాని లాభాలు తీద్దామనే తత్వం ప్రదర్శించరాదని ఆరోగ్య విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ డ్రగ్గిస్టుల అసోసియేషన్ వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. దొంగమందులను అమ్మేపద్ధతి తొలగించడానికి అసోసియేషన్ ప్రయత్నించాలంటూ దొంగ మందుల వ్యాపారం సాంఘిక వ్యతిరేక చర్యయేకాకుండా నేరంకూడా నని ఆయన హెచ్చరిక చేశారు.

ముఖ్యంగా గ్రామాలలో దొంగ మందులు అమ్మడం ఎక్కువగా ఉన్నదంటూ సొంత లాభాల విషయమే కాకుండా మందుల దుకాణాలవారు జాతి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోవలసిన ఆవశ్యకతను మంత్రి శ్రీ నరసింగరావు [illegible] మంజా వ్యాప్తి [illegible] అవసరంగా ఉండే [illegible] బ్లేట్ల ఖరీదును నికింపజేయటంలోని ఒక దుకాణందారు [illegible]ంచిన సంఘటన ఆయన దృష్టికి [illegible] యిటువంటి ప్రవర్తన [illegible]నీ, పైగా ప్రజావసరానికి [illegible]మైన మందులకు ఎక్కువగా [illegible] పరేట్లకు లభించేట్లు మందుల [illegible]పారస్తులు పూనుకోవాలనీసూచిం[illegible]చారు. పన్నులు కట్టేందుకు వెనుకాడరాదంటూ పన్నులను వ్యాపార దృష్ట్యానేకాక జాతీయ ప్రణాళికావసరాల దృష్ట్యా ఆలోచించవలసిందని శ్రీ నరసింగరావు కోరారు.

అసోసియేషన్ కార్యదర్శి డా॥ రమేశ్ గాంధీ వార్షిక నివేదిక సమర్పిస్తూ దొంగమందుల వ్యాపారాన్ని నిరోధించి మందుల వ్యాపారానికొక నైతికస్థాయి ఏర్పరచడానికి డ్రగ్స్ చట్టాన్ని అమల్లోకి తేవాలని అభ్యర్థించారు. ఉస్మానియా యూనివర్సిటీవారు ఒక ఫార్మసీ కాలేజిని ఏర్పాటు చేయాలనికూడా ఆయన కోరారు. మందుల వ్యాపారస్తుల్లోగల తీవ్రమైన పోటీని ప్రస్తావించి ఆయన ఏదో ఒక రకమైన ధరల కంట్రోలు ఉండడం అవసరమన్నారు. అసోసియేషన్ తరపున ఒక ధర్మవైద్యశాల నడపాలని కూడా డా॥ రమేశ్ గాంధి సూచించారు.

అసోసియేషన్ అధ్యక్షుడు జె.ఎఫ్. డిసోజా ఫెర్నెస్ సభ్యులలో సమైక్యతను ఉద్బోధించారు.

నెప్టెంబరులో బ్రిటన్‌తో ఋణ వ్యవహార సమాలోచనలు

డబ్బుకోసం రాష్ట్రాలు స్మాల్ సేవింగ్స్ వసూళ్లపై ఆధారపడడం మంచిదని సూచన

బొంబాయి, జూన్ 23

భారతదేశం తనకు ఋణాన్ని ప్రసాదించాలని బ్రిటన్‌ను కోరుతూ ఇదమిత్థంగా ఏమీ ప్రయత్నించదలేని కేంద్రార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడిక్కడ తెలిపారు. కామన్వెల్తు ప్రధానుల సమావేశంలోనైనా ప్రధాని నెహ్రూ యీ ఋణ విషయం చర్చించరనీ ప్రపంచబ్యాంకు సమావేశానికై సెప్టెంబరులో తాను వాషింగ్టన్ వెళ్లి తిరిగివస్తూ లండన్‌లో మకాం చేస్తాననీ కూడా టి.టి.కె. అన్నారు.

లండన్‌లో తనెందుకు మకాము చేసింది ఆయన వివరించలేదు.

కేంద్రప్రభుత్వం తలపెట్టిన 100 కోట్ల మార్కెట్ ఋణం సేకరణ జులై ఆఖరుకు ప్రకటించబడుతుందని కూడా ఆయన నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఈ ఉదయం యిక్కడ జరిగిన రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశ చర్చలను ప్రస్తావించి శ్రీ టి. టి. కె. ఆయా రాష్ట్రాలు స్వయంగా ఋణాలను ప్రకటించాలా లేక రాష్ట్రములనుకూడా కలుపుకొని అందరికీ పనికివచ్చేట్లు కేంద్ర ఋణ సేకరణకు ప్రకటించాలా అన్న విషయంమీద ఒక నిర్ణయం గైకొనబడలేదనీ ఇంకా చర్చలు సాగుతున్నాయనీ అన్నారు.

అన్ని రాష్ట్రాలకూ కలిపి అవసరమయ్యే మార్కెట్ ఋణాల మొత్తం దాదాపు 60 కోట్లు ఉంటుంది. ఒక్క కేరళ రాష్ట్రం ఒప్పుకుందిగాని మిగిలిన అనేక రాష్ట్రాలు బహిరంగములో మార్కెట్ ఋణాలను ప్రకటించడానికి శ్రద్ధ చూపడంలేదు. ఇంకా చాలా రాష్ట్రాల బడ్జెట్లు పూర్తిగా తయారు కాలేదు. కాబట్టి మరో వారం పదిరోజుల్లో ఏదో ఒకటి తేలుతుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

తాత్కాలిక పన్నులు

నేషనల్ సేవింగ్స్ పథకంద్వారా ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనే అవకాశం ఎంతో ఉన్నట్లాయన పేర్కొన్నారు.

డివిడెండ్ పన్ను, కంపెనీ రిజర్వుల నిర్బంధ డిపాజిట్ స్కీములు తాత్కాలిక చర్యలేగాని శాశ్వత పన్నులు కావని కేంద్రార్థికమంత్రి తెలిపారు. ఈ తాత్కాలిక చర్యల ద్వారా మరో రెండుమూడేళ్లు ఆదాయం రాబట్టడానికి ప్రభుత్వం పూనుకొంటుందట. పరిస్థితులనుబట్టి యీ తాత్కాలిక చర్యలు కూడా మార్పులకు లోనుకావచ్చునని ఆయన అన్నారు.

విదేశీ మారకం

ఒక విలేఖరి విదేశీ మారకపు పరిస్థితిని గురించి ప్రశ్నించగా ఆ విషయములో మనం జనవరివరకూ ఆగాలనీ, ఒక జాతిచరిత్రలో ఆరునెలలు ఒక లెక్కలోదికాదనీ కేంద్రార్థికమంత్రి అభిప్రాయం వెల్లడించారు. పన్నుల ఎగవేతను నిరోధించేపాతబాకీ వసూళ్ల స్కీమునుగురించి ప్రస్తావించి ఆయన వీటివల్ల దేశఆర్థిక స్థితికి ఏర్పడే నష్టం కచ్చితంగా ఎంతో తేల్చడం బహుకష్టమన్నారు.

కేంద్రం పన్నులు

కేంద్ర బడ్జెటులో పన్నులనుగురించి ప్రస్తావించి శ్రీ టి. టి. కె. తాను ఘోరంగా పన్నులు విధించానని ఒక సాధారణాభిప్రాయం ఉందిగాని, దానికి బలమైనఆధారంలేదనీ న్యాయమైన వ్యాపారానికిగాని, పరిశ్రమకుగాని యీ పన్నులు ఆటంకం అవుతాయని తాను భావించడం లేదనీ అన్నారు.

ఆర్థిక మంత్రుల సమావేశం

ఈ ఉదయం రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశంలోకూడా మాట్లాడుతూ కేంద్రార్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి స్వయముగా రాష్ట్రాలు ఋణాలు సేకరించే వీలున్నప్పటికీ ముఖ్యంగా ఆర్థిక స్థిరత్వంకోసం చిన్న మొత్తాల పొదుపు ఉద్యమముమీద ఆధారపడవలసిందని సలహా ఇచ్చారు. దీనివల్ల ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడదని ఆయన అన్నారు. ఈ సూచనను రాష్ట్రాలు ఆమోదిస్తే స్మాల్ సేవింగ్స్ స్కీముల వల్ల వసూళ్ళనుండి రాష్ట్రాల వాటా 66 2/3 శాతానికి పెంచబడగలదనీ, మిగిలిన 33 1/3 శాతమే కేంద్రం గైకొనగలదనీకూడా కేంద్రార్థికమంత్రి సూచించారు. ప్రస్తుతము రాష్ట్రాలవాటా గత ఏడాది వసూళ్ళ సరాసరి మొత్తంపై 25 శాతం, కొత్త వసూళ్లపై 50 శాతం. గత సంవత్సరం యీ వసూళ్ళు 62.7 కోట్లున్నాయి, ఈ యేడాది 83 కోట్లు అంచనా ఉంది; రాష్ట్రాలు సరిగా సహకరిస్తే యీ వసూళ్లు 120 కోట్లు కాగలవని శ్రీ టి. టి. కె. అన్నారు.

రిజర్వు బ్యాంకు భవనంలో జరిగిన యీ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, బొంబాయి, కేరళ, మద్రాసు, మధ్యప్రదేశ్, మైసూరు, రాజస్థాన్, యు. పి.ల ఆర్థికమంత్రులు, బిహార్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాల ప్రతినిధులు, రిజర్వుబ్యాంకు గవర్నర్ హెచ్. వి. ఆర్. అయ్యంగార్, స్టేట్ బ్యాంకు అధ్యక్షుడు పి. సి. భట్టాచార్య, కేంద్రార్థికశాఖ ప్రధానకార్యదర్శి హెచ్. ఎం. పటేల్‌లు హాజరయ్యారు. సాయింత్రం రాష్ట్రార్థిక మంత్రులతో నేషనల్ సేవింగ్స్ కమీషనర్ రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరగు శ్రీ వెంకటప్పయ్య చర్చలు జరిపారు.

పంచశీల- 'హెచ్' బాంబు నాగరకతలమధ్య బలాబల చర్చలు

కామన్వెల్తు ప్రధానుల సమావేశప్రధానాంశం నెహ్రూ-మాక్మిలన్ చర్చలే

ఇండియాకు తమ వ్యక్తిగత సౌహార్దాన్ని బ్రిటిష్ ప్రధాని వాగ్దానం చేయగలడట

లండన్, జూన్ 23

బుధవారం నుండి ప్రారంభమయ్యే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ముఖ్యపాత్ర వహించవలసినవారు భారత ప్రధాని శ్రీ నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్లనీ, యీసమావేశంలో చర్చించబడగల అనేక విషయాలపట్ల పరస్పర విభిన్నాభిప్రాయాలుగల ఆ ఇరువురూ ఒకరు పంచశీలాత్మక దృక్పథాన్నీ, మరొకరు హైడ్రోజన్ బాంబు నాగరకతనూ వెల్లడిస్తూ చర్చించుకోడమే సమావేశ ప్రధానాంశంకాగా మధ్యవర్తిత్వ రాజ్యాలుగా ఆస్ట్రేలియా, కెనడాలు వ్యవహరిస్తాయనీ యు.పి.ఐ. ప్రతినిధి వ్రాస్తున్నాడు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. తొమ్మిది సభ్యరాజ్యాలనుండి ప్రధానులు లేదా వారి ప్రతినిధులూ లండన్ చేరుకుంటున్నారు. భారతప్రధాని నెహ్రూ ప్రత్యేక ప్రతినిధి శ్రీ వి.కె. కృష్ణమీనన్ [illegible] మంగళవారం వస్తారు.

అనేక సమస్యలపట్ల కామన్వెల్తు సభ్యరాజ్యాలమధ్య అభిప్రాయాలు విభిన్నతగా ఉన్నాయన్న విషయం జగద్విదితం. అందువల్లనే సిలోన్, న్యూజీలాండు, దక్షిణాఫ్రికా ప్రధానులు తాము స్వయంగా హాజరు కాలేమన్నప్పుడు యీ కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని వాయిదావేస్తే బాగుంటుందని కొందరు సూచించారు.

ఈమధ్య లండన్ పత్రికల్లో కూడా ఇండియా వ్యతిరేక, నెహ్రూ వ్యతిరేక ప్రచారం సాగుతున్నది. విదేశీ మారకం లభ్యంకాక ఇండియా ద్వితీయ ప్రణాళిక దెబ్బతింటున్నట్లు పత్రికలు వ్రాస్తున్నాయి. ఈ పరిస్థితులలో పరస్పర విభిన్న దృక్పథాలతోనే ఇండియా, బ్రిటన్‌లు యీసమావేశంలో పాల్గొనవలసివస్తుంది. కాబట్టి ముఖ్యంగా నెహ్రూ - మాక్మిలన్ చర్చలుతప్ప కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఇతర విశేషం ఉండదు. ఇతర ప్రధానులు, ప్రతినిధులూ తమ అభిప్రాయాలనుమాత్రం తెలియజేస్తూ ఉంటారు.

అభిప్రాయాలు భిన్నంగా ఉన్నప్పటికీ వ్యక్తిగతస్థాయిలో ఆసియా రాజ్యాలతోను, ముఖ్యంగా ఇండియాతోను సత్సంబంధాలను పెంపొందించుకోడానికే బ్రిటిష్ ప్రధానిమాక్మిలన్ ఆతురత చెందుతున్నట్లు కూడా తెలుస్తున్నది. అందువల్ల ప్రధాని నెహ్రూ రక్షణమంత్రి కృష్ణమీనన్‌పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపడానికి మాక్మిలన్ మంత్రివర్గ సభ్యులు పూనుకొంటున్నారని తెలుస్తున్నది. వ్యక్తిగతంగా తమ సంపూర్ణమైన సుహృద్భావం భారతదేశానికి లభించగలదని వారు ప్రధాని నెహ్రూకు హామీ యిస్తారట. మాక్మిలన్ విధానాలు ఆయన ఆశించే వ్యక్తిగత సౌహార్దానికి ఏమాత్రం అడ్డురావనే యిక్కడి భారతీయ వర్గాలవారు ఆశిస్తున్నారు.

ఇండియానుంచి బ్రిటన్‌కు కారులో ప్రయాణం

లండన్, జూన్ 23

మలయానుంచి ఎ. టి. రాజా అనే 30 ఏండ్ల మలియన్ యువకుడు, ఇండోపాకిస్తానీ ఉపఖండంద్వారా కారులో ప్రయాణంచేసి, ఇటీవలనే లండన్ వచ్చాడు. కొంత పాతబడిన ఒక బ్రిటిష్ స్పోర్ట్స్ కారునుకొని, దానితో ఈ 12 వేలమైళ్ళ ప్రయాణాన్ని జరపటానికై, మొదట అతడు సింగపూర్ నుంచి ఓడద్వారా మద్రాసు చేరుకొన్నాడు. అక్కడనుంచి బొంబాయి మీదుగా అలహాబాదు, తర్వాత అమృత్‌సర్ వెళ్లాడు. అక్కడనుంచి లాహోర్, సింధు లోయద్వారా సుక్కూర్, ఆతర్వాత క్వెట్టాద్వారా పర్షియా చేరుకొన్నాడు. అక్కడనుంచి టర్కీ, గ్రీస్, యుగోస్లావియా, ఆస్ట్రియా, జర్మనీ, ఫ్రాన్సులమీదుగా ఇంగ్లండు చేరుకొన్నాడు, అతడు మొత్తంమీద ఈ కారులో 12,317 మైళ్ళ దూరాన్ని 36 ప్రయాణపు రోజులలో ప్రయాణం చేశాడు ఇటువంటి దూర ప్రయాణాలకు సాధారణంగా స్పోర్ట్స్ కారును ఉపయోగించరు. అయినప్పటికీ ఈకారు దారిలో ఎక్కడా అతనికి ఏ విధమైన ఇబ్బందినికూడ కలిగించలేదు.

చైన్‌లేని సైక్లింగ్

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుంభకోణానికి చెందిన ఎస్- ఎ- రాజన్ చైనులేని సైకిలును 56 గంటలు నిర్విరామంగా నడపుటకు విక్టరీ స్పోర్ట్స్‌గ్రౌండ్స్‌లో ఈ నెల 25 వ తేదీన ప్రారంభిస్తాడు.

వరంగల్ నగర కనీసావసరాలు

ప్రభుత్వం శ్రద్ధచూపి అభివృద్ధికి దోహదమివ్వాలని అభ్యర్థన

(స్వ. వి)

వరంగల్లు, జూన్ 23

"పురపాలక సంఘాలు ప్రజలకు శ్రేయోదాయకంగా పని చేయడానికి వీలుగా అభివృద్ధి చెందుటకుగాను వెనుకబడిపోతున్నవి. ప్రభుత్వం శ్రద్ధ వహించి ఆ వ్యవస్థను పటిష్ఠం చేయాలని 50 సంవత్సరాల క్రితం ఏర్పడి పని చేస్తున్న వరంగల్ పురపాలక సంఘం యిలా పటిష్ఠం చేయబడవలసిన పురపాలక సంఘాల్లో ఒకటి అని ప్రజలలో సాధారణాభిప్రాయం ఏర్పడుతున్నది.

వరంగల్ పురపాలక సంఘము 50 సంవత్సరాల క్రితం ఏర్పడినప్పటి జనాభాతో ప్రస్తుతం జనాభాను పోల్చుకుంటే పది రెట్ల పెరుగుదల కనిపిస్తుంది. అప్పటి దృష్టితో ఏర్పాటయి నడుస్తున్న ప్రస్తుత సౌకర్యాలు ఏమాత్రం సరిపోవనీ, పురపాలక వ్యవస్థ వరంగల్లుకు వచ్చిన ప్రతి మంత్రికీ, అధికారులకూ తమకు కావలసిన సౌకర్యాల గురించి తెల్పుకొన్నప్పటికీ మంత్రులుకాని, అధికారులుకాని ఈ విషయంలో ఏమీ శ్రద్ధవహించినట్లు కనబడుటలేదనీ ప్రజలలో ఒక భావం ప్రబలుతున్నది.

నీటి యెద్దడి

ప్రతి సంవత్సరం మార్చి-ఏప్రిల్ మాసాలలో వరంగల్లులో నీటి ఎద్దడి పరిపాటి అయిపోయింది. హన్మకొండ, వరంగల్లులో 4నర లక్షల గ్యాలనుల నీరును ట్టోరు చేయగల 2 టాంకులూ చాలకపోవడం, పరిశ్రమలకు యిందునుండే నీటిసప్లయి చేయడం కారణాలు. మొత్తము 2½ లక్షల జనాభాకు సగటున 2నర గ్యాలనుల నీరు రోజుకు సప్లయి చేయబడుతున్నది. చాలీచాలని నీటి సప్లయి వల్ల వరంగల్లు ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు.

నగరానికి నీటిని సప్లయి చేసే ధర్మసాగరం టాంకు దూరము యుండటంకూడ ఒక కారణమే. అదీకాక ధర్మసాగరం చెరువుక్రింద వ్యవసాయానికి కొంత నీరు కేటాయించటంకూడా జరుగుతున్నది. ఒక వేళ భారతప్రభుత్వం రూరల్ స్కీముక్రింద మంజూరిచేసిన మొత్తం వచ్చినచో నీటి సప్లయి అభివృద్ధి కాగలదని తెలుస్తున్నది.

మురికి పేటలు

ఇక మురికి పేటల విషయం. నగర పాలక సంఘం ఇదివరకు పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పారిశుద్ధ్యపు సిబ్బందియే ఉన్నదిగాని, జనాభా ననుసరించి దానిని ఎక్కువ చేయలేదు. మునుపు బండ్లలో చెత్త తీసుకొనిపోబడేది. మునిసిపల్ ఎన్నికల తర్వాత ఒక కారు కొనబడింది. ఆ కారు వెడల్పుగా ఉండే బజారులలోని పెంటనుతప్ప చిన్నగల్లీలలోని పెంటను తీసివేయలేకపోతున్నది. బాగుచేయబడని గల్లీలవల్ల పట్టణంలో "కలరా", "మశూచి", "శీతజ్వర" వ్యాధులు వ్యాపించినవి. అధికారులలెక్కలనుబట్టి శీతజ్వరం ఇంతవరకు 258 మందికి సోకింది. అందులో 25 గురి పరిస్థితి తీవ్రంగా ఉంది.

వరంగల్లు నగర విస్తీర్ణం 12 మైళ్ళ వరకూ వ్యాపించింది. ఈ నగరానికి దాదాపు 200 మంది హెల్తు సిబ్బంది ఉండుట సరిపోదు. కనీసం 500 మందైనా ఉండటం అవసరం అనిభావించబడుతున్నది. నగరంలో మూత్రశాలలను నిర్మించుటకు కొన్నిసలు తీర్మానించినాఅవి ఇంతవరకు నిర్మించబడలేదు.

విద్యుచ్ఛక్తి సప్లయి

విద్యుచ్ఛక్తి సప్లయి గురించిన వ్యవహారంకూడా చాలా అసంతృప్తికరముగాఉంది. వరంగల్లులోని అజంజాహిమిల్లునుండినగరానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుతున్నది. అప్పటి ప్రభుత్వంతో చేసుకున్న ఒడంబడిక ప్రకారంగా ఈ బట్టలమిల్లు నీరు తీసుకొని దానికి బదులు కరెంటు సప్లయి చేస్తున్నది. ఈ పట్టణానికి ఒకప్రత్యేకమైన విద్యుదాధారం లేకపోవటము మూలాన కనీసం నెలకు రెండుసార్లయినా పట్టణమంతా చీకటిమయం కావడం తప్పటంలేదు.

ప్రభుత్వంచే వరంగల్ నగరాభివృద్ధికోసం మంజూరు చేయబడిన 25 లక్షల రూపాయల స్కీములో మూడింటిని చేర్చుటకు ఎక్కువ పన్నులవల్ల వచ్చే ఆదాయంతో పారిశుద్ధ్యం సిబ్బంది, మూత్రశాలలు, పాయఖానాలుమిగతా ఇతర విధములైన అభివృద్ధికరములైన పనులను చేయుట ఎంతో అవసరము.

ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టియందుంచుకొని వరంగల్ పురపాలకసంఘం ఆంధ్రప్రదేశ్‌లో రెండో స్థానం వహించరగినది కావున ఆంధ్ర, తెలంగాణ ఒప్పందాల ప్రకారం నగరాభివృద్ధికి ప్రభుత్వం చేయూతఇవ్వాలని ప్రజలు ఆశిస్తున్నారు.

మరోవంద ఫ్లూ కేసులు

నగరంలో వ్యాధినిరోధక చర్యలు ఉధృతాన్ని తగ్గిస్తున్నవి

హైద్రాబాద్, జూన్ 23

గడచిన 24 గంటలలోనూ ఉభయ నగరాల్లో ఫ్లూవ్యాధి చికిత్సకు ఏర్పాట్లు జరిగినఅయిదుఆసుపత్రులలోమరో 100 కొత్త కేసులు చేర్చబడ్డాయి.

ఈ విషయాన్ని నేడు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్యశాఖవారు వెల్లడిస్తూ ఆసుపత్రులలో చేర్చబడిన కేసులుకాక విడిగా ఇండ్ల వద్ద ఫ్లూవ్యాధికి చికిత్సపొందుతున్న 111 మంది ఉన్నారని తెలిపారు. ఇండ్లవద్ద చికిత్సకోసం ప్రత్యేకంగా సంచార యూనిట్లు పనిచేస్తున్నాయి.

అధికార పూర్వకంగా వెల్లడింపబడుతున్న లెక్కల ప్రకారం మే 23వ తేదీన మొట్టమొదటి ఫ్లూకేసు కనుగొనబడినప్పటినుండి నేటివరకు ఆసుపత్రి చికిత్సకు చేర్చబడిన రోగుల సంఖ్య 1220.

అనధికారవర్గాలఅంచనాప్రకారము ఉభయ నగరాలలో ఫ్లూ వ్యాధి సోకినవారు దాదాపు మూడు వేలమంది ఉంటారని తెలుస్తున్నది. అంటువ్యాధుల వ్యాప్తికి అనుకూలముగా ఉండే సీజన్ మార్పు ఉభయ నగరాలలో గోచరిస్తున్నందునకూడా కొంత ఆందోళన వ్యక్తమౌతున్నది. వ్యాధి నిరోధానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వ్యాధి ఉధృతాన్ని నిరోధించగలుగుతున్నట్లు తెలుస్తున్నది.

త్వరలో అమ్మకంపన్ను సలహాసంఘనిర్మాణం

పూనుకొని ప్రభుత్వం పరిస్థితి తీవ్రతను సడలించాలని కామర్స్ ఛేంబర్ అధ్యక్షుని ప్రకటన

రేపుసర్వవ్యాప్తసమ్మెకుపూనిక

హైద్రాబాద్, జూన్ 23

రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి సూచించిన పద్ధతిపై సాధ్యమైనంత త్వరలో అమ్మకము పన్ను సలహాసంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ హైద్రాబాద్ కామర్స్ పరిశ్రమల ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ వాసుదేవనాయక్ నేడొక ప్రకటన చేశారు.

టోకువర్తకవ్యాపారస్తులుసాగిస్తున్న సర్వవ్యాప్త సమ్మెపట్ల ఆయన ఆందోళన వెల్లడించారు. వ్యాపారస్తులకు తగినంత ప్రాతినిధ్యమిచ్చి అమ్మకం పన్ను సలహాసంఘాన్ని త్వరలో ఏర్పాటు చేస్తే పరిస్థితి తీవ్రత కొంత సడలవచ్చునని శ్రీ వాసుదేవనాయక్ అభిప్రాయం వెల్లడించారు.

రేపు సాధారణ సమ్మె

అమ్మకం పన్ను రేట్ల హెచ్చింపునకు నిరసనగా ఉభయ నగరాల్లోని వంద వ్యాపార సంస్థలు, జిల్లాలలోని వివిధ వ్యాపారస్తులు రేపు 25వ తేదీన సర్వవ్యాప్త సాధారణ సమ్మె జరుపడానికి నిశ్చయించారు. రాష్ట్ర టాక్స్‌పేయర్ల అసోసియేషన్‌కూడా యీ జనరల్ సమ్మెకు సానుభూతితో ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తున్నది. జనరల్ సమ్మెతోపాటు ఊరేగింపులు, బహిరంగ సభలు జరుగగలవు.

రాష్ట్ర ఓటర్లు టాక్స్‌పేయర్ల సంస్థ కార్యదర్శిని శ్రీమతి జె. ఈశ్వరీబాయి వ్యాపారస్తులు తలపెట్టిన జనరల్ సమ్మెను ప్రోత్సహిస్తూ నేడొక ప్రకటన కావించారు.

జంటనగరాల్లో హోల్ సేల్ బట్టల వ్యాపారస్తులు సమ్మె ప్రారంభించి నేటికి 10 రోజులైంది.

1 లక్షమంది గుమాస్తాలకు దెబ్బ

ఈ సందర్భంలో సికింద్రాబాద్ గుమాస్తాల సంఘం అధ్యక్షుడు శ్రీ కంకర్ల వెంటయ్య ఇలా ఒక ప్రకటన చేస్తున్నారు:

"అమ్మకంపన్ను హెచ్చింపునకు వ్యతిరేకముగా సికింద్రాబాదు, హైద్రాబాదు, వరంగల్, నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాదు, పనపర్తి మొదలగు నగరాలలోని హోల్‌సేల్ బట్టలవర్తకులు 15వ తేదీనుండి ప్రారంభించిన హర్తాళ్ తొందరలోనే ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారాన్నంతా స్తంభింపజేసి, సర్వవ్యాప్తం కావించేందుకు సన్నాహములు జరుగుతున్నాయి. ఇందుకు ఐక్యకార్యాచరణ సమితి యేర్పడుతున్నది.

మునుపు యేడుకోట్ల ఆదాయం వచ్చే అమ్మకంపన్నును, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పదినుండి పదిహేను కోట్లవరకు ఆదాయం పెరుగునట్లు, హెచ్చింపించిందిలనేకజీవితావసరవస్తువులైన ధాన్యాలు, పప్పులు, నూనెలు, పంచదార, బెల్లం, అగ్గిపెట్టెలు, వంట చెరకులు మొదలగు వస్తువులపై కొత్తగా అమ్మకంపన్ను తగిలింది.

ఇదివరలో పదివేల అమ్మకమునకు వర్తించేపన్ను యిప్పుడు యేడునర్నర వేలకే వర్తిస్తుంది కాబట్టి చిల్లర దుకాణాదారులపై కూడా భారం పడుతుంది.

తెలంగాణ ప్రాంతంలో యాబది శాతం, ఆంధ్రప్రాంతంలో యిరువది శాతం మొత్తం పన్నులను హెచ్చించారు. మామూలు కొనుగోలుదారుని కొనుగోలుశక్తిపై దెబ్బతీసే పరిస్థితి ఇది.

ఇందువల్ల కొనుగోలుశక్తి పడిపోయి పూర్తి వ్యాపారమే స్తంభించిపోయే ప్రమాదము గోచరిస్తున్నది. వ్యాపారముతో ముడిపడివున్న గుమాస్తాలు అష్టకష్టాలకు గురికాకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం వ్యాపారరంగంలో 1½ శాతం గుమాస్తాలు వున్నారు.

వ్యాపారస్తులు నివేదించిన న్యాయమైనకోరికల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మకపు పన్ను చట్టాన్ని అనుకూలంగా సవరించి, యేకముఖంగానే అమ్మకపు పన్నువుంచి బట్టపై రేట్లను తగ్గించి ఇతర ముఖ్య జీవితావసర వస్తువులను మినహాయించేచర్యలు తీసుకోవలెనని అభ్యర్థిస్తున్నాను.

ఈ పరిస్థితులలో జంట నగరాల హోల్ సేల్ బట్టలవర్తకుల హర్తాళ్‌ను 25 వ తేదీ మంగళవారము నాడు జరుగనున్న సర్వవ్యాప్త సాధారణ సమ్మెకు బలపరుస్తూ గుమాస్తాలు ఊరేగింపులు, బహిరంగసభల్లోపాల్గొనగలరని కోరుతున్నాను."

అపురూపమైన పక్షులు

బి.బి.సి. అన్వేషణ

లండన్, జూన్ 23

అపురూపమయినపక్షులకు నివాస స్థలంగా పేరుగాంచిన న్యూగినీ యిటీవలనే డేవిడ్ అటెన్‌బరో అనే బి-బి-సి- టెలివిజన్ ప్రొడ్యూసర్ ఛార్లెస్ లాగన్ అనే ఫిల్మ్ ఛాయాగ్రాహకుడు వెళ్ళారు- వీరిద్దరుఇంతకు పూర్వం అపురూపమయిన జంతువుల కోసమై 1954లో నయ్రాలియోకు, 1955 లో బ్రిటిష్ గయానాకు, 1956 లో ఇండోనేషియా వెళ్ళినారు న్యూగినీనుంచి సెప్టెంబరు మధ్య లో లండన్ తిరిగి రాగలమని అపురూపమయిన పక్షుల కోసమై కామక్కడ జరిపిన అన్వేషణను సంవత్సరాంతం లోగా టెలివిజన్‌లో ప్రదర్శించడానికి వీలుకలుగవచ్చునని వారు ఆశిస్తున్నారు.

న్యూగినీలో అపూర్వమైనపక్షులు అనేక రకాలవి ఉన్నాయి. ఇందులో కొన్ని సజీవంగా బయటి దేశాలకు వెళ్ళడం కొనరాబడ్డ యుండలేదు. ఇప్పుడు న్యూగినీ వెళ్ళి కొన్ని పక్షులను తీసికొని రావలెనని వాటినివాటి సహజ పరిసరాలలో ఫిల్ముతీయాలనీ బి-బి-సి- వ్యక్తులు సంకల్పించారు. న్యూగినీలో పక్షులే గాక అనక్తినకలిగించే అసకరకాల జంతువులు కూడ ఉన్నాయి. అక్కడ నుంచి వారు పక్షులను, జంతువులను ఏమైనా తీసుకొనివస్తే వాటిని లండన్ జంతుప్రదర్శన శాలకు బహూకరించుతారు.

నగరంలో దొంగతనాలు

పోలీసుల గస్తీ ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 23

హైదరాబాదు నగరపు కొన్ని ప్రదేశాలలో పోలీసులు రాత్రింబగళ్ళు కాపలా కాస్తున్నారు గడచిన కొన్ని దినములనుండి కన్నపు దొంగతనాలు ముఖ్యంగా పగటిపూట హెచ్చినవి. ఈ దొంగతనాలు నానక్ నగర్, అమీర్ పేట, గరీబ్ నగర్ లందు ఎక్కువగా జరుగుచున్నవి. ఈప్రాంతములందు కరూన్లు మరియు [illegible] ప్రవేశించి [illegible] వచ్చిన ఉద్యోగులు [illegible] పోలీసులనుకల్పిన సమయములందు కన్నపు దొంగలు ఇళ్ళకులు వసలగొట్టి అవలీలగా లోనికి ప్రవేశించి తమ పనినిపూర్తి చేసుకొంటున్నారు. ఈ ప్రాంతములందు జరిగిన దొంగతనములలో చాలా ఒక్కరి చేతనే జరుపబడినవని పోలీసులు భావిస్తున్నారు. అట్టి అనుమానితుడు ఇటీవలనే పోలీసులకుపట్టుబడినాడు.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప కనిపెట్టినవారు. హైదరాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన తాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠిరోడ్, ఫోన్: 5591 సంప్రదింపవచ్చును. సంప్రదించు వేళలు: ఉ॥ 8-0 గం॥ నుండి 12-30 వరకు & సా॥ 4-0 గం॥ నుండి 7-30 గం॥ వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వజ్రాది నవరత్నములతో తయారుచేయబడినది.

దీర్ఘవ్యాధుల నిర్మూలనకు నరముల బలహీనత, మలబద్ధము, అతిమూత్రవ్యాధి, చుతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణ వ్యాధి, మొలలు, పోటకాయ, ఉబ్బసము మొదలగు వ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము.

అన్ని క్యాన్సర్ల అడ్రసులకు, ఉచిత బిలేరేషనుల వారికుండి.

Navaratna Kalpa
Pharmacy
Jalandhar City (India)

మరపురాని రెండు పుస్తకాలు

[న్యాయమూర్తి ఎస్. కె. దాస్]

జీవితం ఒక పెద్దయాత్ర. ఈ యాత్రిలో ఎందరో మనతో నెట్టాపట్టాలు కలిపి నడుస్తూ ఉంటారు. కొందరు ఎక్కడో ఆగిపోతారు. కొందరు దారి మారిపోతారు. మన దారిని మనం ముందుకు సాగిస్తూంటాం. కష్టం సుఖం తెలుసుకుంటూ అనుభవం గడించుకుంటూ 'రేపు' వేపు వెళుతూ ఉంటే 'నిన్నటి' మిత్రులు ఎందరో ఎన్నో సందర్భాల్లో జ్ఞాపకం వస్తూంటారు. కొందరు గుర్తు కొచ్చినపుడు మన మనస్సులో కృతజ్ఞత, అభిమానం ఉప్పొంగుతాయి. మైత్రి, దాని ప్రభావం అలాంటివి

మరొకరకం మైత్రి వుంది. ఈ తరహా మైత్రి తలపుకు వచ్చినపుడు స్మృతిపథంలో ఎన్నో విషయాలు స్ఫురిస్తాయి. మనస్సులో ఎన్నో భావాలు ప్రదర్శితమవుతాయి, హృదయాన్ని కదిలిస్తాయి. మంచి పుస్తకాలప్రభావంఇలాంటిది. అవి మరువరాని స్నేహితుల వంటివి. మంచి పుస్తకాలు మన జీవిత రీతులనే కొత్త మార్గాలను పట్టించగలవు. నిరాశతో కృంగిపోతున్న బాడి జీవిత తత్వంలో ఆశాజ్యోతిని వెలిగించి కొత్తమార్గాన్ని చూపిస్తాయి. క్రొత్త బలాన్ని, జవాన్ని చేకూరుస్తాయి.

ఆర్చే తీర్చే అప్తులవంటివి పుస్తకాలు. ఇటువు నాకత్యంత ఆప్తములయిన రెండు పుస్తకాలు గురించి చెబుతాను.

ఒకటి దేశీయ గ్రంథం - బంగ నవల "ఆనంద్‌మఠ్" - మరొకటి మనకు సుదూరాన ఉన్న స్వీడన్ దేశానిది.

"ఆనంద్‌మఠ్" రచయిత బంకిం చంద్ర ఛటర్జీ; ఆధునిక బెంగాలీ నవలకు ఆయన జనకర్తయ్యాడు. ఈనవల 1880 82 సంవత్సరాల మధ్యకాలములో, ధారావాహికంగా వెలువడింది-

కథాకాలం వర్ణనినిమిత్తం బ్రాబ్దపు ఉత్తరార్థం; 1770 లో సంభవించిన ఘోరక్షామం, రెండేళ్ళ తరువాత జరిగిన సన్యాసుల విప్లవం ఈ నవల ఇతివృత్తానికి ఆలంబనం అయ్యాయి. అవి కేవలం ఆధారభూతాలేతప్ప ప్రాతిపదికలు కావు ఈ నవలను అక్షరాలా చారిత్రిక గ్రంథంగా భావించరాదని రచయితే స్వయంగా స్పష్టపరిచారు.

ఇందులోని పాత్రలన్నీ కల్పితాలే. ఇందులో ఆకాలపు చరిత్రకు సంబంధించిన వాస్తవిక పాత్రలు చాలా తక్కువ.

ఆనంద్‌మఠ్ గొప్ప నవల. ఇందులో విశిష్టమైన శిల్పం ఉంది. అప్పుడే మొలకెత్తిన జాతీయాభిమానం, ఆనాటి మనలోటుపాట్లు, స్వాతంత్ర్య సమరంలో స్త్రీలు నిర్వహించదగు పాత్ర, ఆ సమర లక్ష్యాల స్వరూప స్వభావాలనూ సిద్ధహస్తుడి నైపుణ్యముతో బంకించంద్రుడు మరపురాని విధంగా ఇందులో చిత్రించాడు. పదిహేనేళ్ళ బాల్యప్రాయంలో ఆనంద్‌మఠ్ నవల తొలిసారిగా చదివినపుడే నేను ముగ్ధుడినయిపోయాను.

మాతంత్రిగారు నన్ను పిలిచి, ఆ పుస్తకం చదివి వినిపించమనడం నాకిప్పటికి గుర్తుంది. తొలి అధ్యాయాలలో క్షామదేవత నిలయనృత్యం కళ్లకి కట్టినట్టు కనబడుతుంది. ఆ కాటకానికి కటకటలాడిపోయిన వేలాది ప్రజల దురవస్థలు హృదయాన్ని కదిలిస్తాయి, కరిగిస్తాయి ఒక ఉత్తమ గ్రంథం ప్రభావం ఎంతటిదో అది పఠితలలో ఎంతటి ఉత్తేజాన్ని ఉద్రేకాన్ని రేకెత్తిందగలదో నాకు అవగతమయింది. ఈనాడు ఆసేతుహిమాచలం, ఇంటింటా వినబడే 'వందేమాతరం' గీతం తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' పుటలలో పరిచయమవుతుంది. అది అందులోని పాత్రల అభిమానగీతం-అది ఆమర గీతం. దాన్ని భారతీయులు ఎప్పుడూ పాడుకుంటారు.

అది సర్వదా వారిస్మృతిపథంలో మెదుల్తూ ఉంటుంది. ఆ పాటలో పాటే పోటీ ఈ నవల కూడా.

పఠితనంలోనే ఈ పుస్తకం నాకు దేశమంటేనిమిటో, దేశభక్తిఅంటే ఏమిటో తెలియచెప్పింది. నాకూ, నాలాగే ఆనాటి వేలాది యువజనానికి, స్వాతంత్ర్యం విలువనీ, దాని ఆవశ్యకతనీ ప్రబోధించింది. ఆ లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో కృషిచెయ్యాలి-పోరాడాలి అదిసిద్ధించిన తర్వాత దాన్ని పరిరక్షించుకొనడాని: నముచిత మార్గాలలో మనసారా కృషిచేయాలి.

స్వాతంత్ర్యంతో, సర్వసంపదలతో, సమైక్యతతో, నవనవోన్మేషితమైన జవనత్వాలు విలసిల్లే నవభారత స్వరూపాన్ని, ఎందరో జ్ఞానులూ, రచయితలూ, నాయకులూ చిత్రించి ధన్యులయ్యారు. ఇది 19వ శతాబ్దపు ఉత్తరార్థం నుంచి నిన్న మొన్నటివరకూ కల్పించుకున్న పరిబుద్ధ భారతావని స్వరూపం.

బంకించంద్రుడు కూడా ఈమనోజ్ఞరూపాన్ని దోహించుకున్నాడు. దానినే మనకు 'ఆనంద్‌మఠ్' లో చిత్రించి చూపాడు.

భక్తి జ్ఞానం ఒకేచోటఉంటాయి. సత్ప్రవర్తనే సర్వకార్యసాధనకు మార్గదర్శకమవుతుంది. ఉత్తేజాన్నిస్తుంది. మహత్తర లక్ష్యసాధనకు వరుల శ్రేయస్సుకోసం స్వార్థాన్ని త్యజించడం అవసరం అనే ప్రబోధం కథలో అడుగడుగునా కనబడుతుంది.

వాస్తవానికి మనం స్వాతంత్ర్యం అనేది కొంతవరకు సాధించినా ఆగమ్యం ఇంకా చేరుకోలేదు. కథలో ముఖ్యపాత్రల్లో ఒకడైన సత్యానంద గోస్వామి ఒక ఘట్టంలో నాయకత్వం వదులుకోవలసివస్తుంది. అప్పటికింకా సంపూర్ణవిజయం సిద్ధించనే లేదు. ఆ క్షణంవరకూ అతడు ఎవరినెదరించి పోరాడేడో, వారికే తన స్థానాన్ని ఒప్పగించవలసి వచ్చినపుడు అతను పడినబాధ, పుస్తకం చదువుతున్న నేను కూడా అనుభవించాను. ఆనాటి అనుభూతి నాకిప్పటికీ గుర్తే.

సత్యానంద్ గురువు అన్నట్లు అప్పటికింకా, కాలం పరిపక్వం కాలేదు. కాన ఇటువంటి నీతి వాక్యాలు అని ఎంతటి సదసద్వివేచనయుక్తములయినప్పటికీ యువ రక్తపు ఉద్రేకాన్ని ఉపశమింపచేయలేవు. "విజ్ఞానం దినదిన ప్రవర్ధమానం అవుతున్నా భక్తి గౌరవాలకు లోపం రారాదు." అన్న సూక్తిని జీర్ణించుకోడానికి కూడా కొంతకాలం పోవాలి. మరింత అనుభవం కావాలి.

ఇక రెండవ నవల. పేరు 'బరాబాస్' 1951 లో నోబెల్ సారస్వత బహుమానం అందుకున్న స్వీడిష్ రచయిత పార్ లాగర్‌క్విస్టు రాసినది. ఈ కథ కొన్ని దశాబ్దాలనాటి దయినప్పటికీ ఆకథాంశం నేటికీ సజీవమై నిలచింది. బరాబాస్ యూదుడు, దొంగతనాలూ,హత్యలూ చేసినపాపి. పాస్కోవర్ విందు సందర్భంలో యూదు ఖైదీలను అందరిని విడుదల చేయడం అనాటి కోర్టు ప్రభుత్వ ఆచారం. ఆ సందర్భంలో ఏసుక్రీస్తును విడుదల చేయాలనుకుంటారు. కానీ యూదులందరూ బరాబాస్‌నే విడుదల చెయ్యాలని పట్టుబడతారు. చివరికి బరాబాస్ తప్పించుకుంటాడు. అతని స్థానే నిఖిల జగతికి కర్తకుడయిన ఏసుక్రీస్తు వధ్యస్థానంలో బలిచి ప్రాణంఅర్పిస్తాడు. బరాబాస్ అప్పటివరకూ మొండి కత్తినమనిషి. నిర్ణయుడు. సంఘద్వేషి, క్రీమానురాగాలు అతని దృష్టిలో అర్థరహితాలు. క్రీస్తును ఆరాధించిన వారందరూ ఒట్టి అవి కులనీ, వాని నలనీ అతని మతం. అయినా ఆ క్రీస్తే అక్షరాలా తన స్థానే అసువులర్పించాడు. ఈ సంఘటన అతన్ని కదలించి వేస్తుంది. అతడు నమ్మలేకపోయిన ఈ సత్యం యావజ్జీవితమూ అతని మనస్సును కలవరపెడుతూనే వుంది.

ఇది సంఘంలోని హెచ్చుతగ్గులనీ అన్యాయాలనీ అక్రమాలనూ ఏకాకిగా ఎదిరించి పోరాడిన వ్యక్తికథ దుర్మార్గుడై మనుష్యులమీదా మంచి తనమీదా నమ్మకం పోగొట్టుకున్నా చివరికి ఏసుక్రీస్తుచేసిన మహాత్యాగ ఫలితంగా హృదయపరివర్తనంపొంది ఆ పశ్చాత్తప్తుడైన కాని కథ విశ్వజనీనదృష్టితో, జాతిమత భేదాలకు, భూత భవిష్యద్వర్తమాన కాలాలకు అతీతమయిన దృష్టితో చెప్పిన కథ. ఇటువంటి కథను చెప్పి ఒప్పించడం చాలా కష్టం. కానీ ఈ రచయిత ఈ కథ చెప్పిన విధం, భావనాశక్తి, రచనా కౌశల్యం, ఈ పుస్తకాన్ని మనస్సుకి హత్తుకునేట్లు చేస్తాయి చదవడం అయిపోయినా బరాబాస్ మన కళ్ళ ఎదటే మనలుతూన్నట్టుంటాడు అతని క్షోభ మన మనసులో మెదులుతూ ఉంటుంది. ఆ నాడు బారాబాస్‌కు అందని, అర్థంకాని ప్రశ్నలవంటివే ఇన్ని శతాబ్దాల తరువాత ఈనాడూ మానవాళికినవాలుగా నిలిచాయి నాగరికత సంస్కారము ఇంతగా వృద్ధిపొందినా ఈనాటికీ భౌతిక శక్తికే ప్రాధాన్యం ఎక్కువ లభించింది. విజ్ఞానంతోనమానంగా వికాసం పెరగలేదు. బరాబాస్ నంగతే మాడండి- తను చేస్తున్నది వృథా ప్రయత్నమని తెలిసీ తెలియని పరిస్థితులలో అతడు సంఘమును ఎదిరించాడు. అంతరాంతరాలలో తన ప్రవర్తన తప్పుఅని అతనికి తెలిసినా దాని పూర్తి ప్రభావాన్ని అర్థంచేసుకోలేక పోయాడు. యీ ఇరవయ్యో శతాబ్దంలో మన పరిస్థితీ ఇంచుమించుఅలాగేఉంది. రానున్న పరిమాదాలు అరిష్టాలు మనకు కనబడుతూనే ఉన్నాయి. అయితేఅవి విరుచుకుపడకుండా నివారించడానికి మనజ్ఞానాన్ని విజ్ఞతనీ వినియోగపరుచుకోవాల్సి ఉంది. కాని యేమి జరుగుతోంది? మనం కూడా బరాబాస్ వైఖరినే అవలంబిస్తున్నామే మోనని పిస్తుంది. బరాబాస్‌కు పశ్చాత్తాపం విసుగెత్తినక్షణాన అతనిలో ఒకవిధమయిన ఉదాసీన భావం కలిగింది. నిర్లిప్తంగా నవ్వుకుంటాడు. 'ఇది ఇంతేలే' అన్నధోరణిలో విసుగుతో లేచి వెళ్ళిపోతాడు.

ఆధునిక మానవుడి కథ లాగే ఉంది. ఈ భౌతికశక్తి ప్రభావాన్ని అతడు భరించలేడు. కాదన త్రోసిరాజనలేడు. బరాబాస్‌లాగేవిసువుతో ఆపైన నిర్లిప్తతతో నిట్టూర్చి నిత్యకార్యక్రమంలో మునిగిపోతాడు. ఆయాత్ర అంతే.

ఈస్థితిలో 'పరస్పరం ప్రేమ పెంపొందాలి'అన్న సందేశంలేలగా సుదూరాలనుండివినబడుతుంది- కానీ దాని ప్రభావం గొప్పది. అది పని చేస్తుందా? మానవుడు దాన్ని శిరసావహిస్తాడా? మానవ శ్రేయస్సుకోసం ప్రాణాలర్పించిన ఏసుక్రీస్తు నిఖిలమానవాళి హృదయంలో తిరిగి నిలిపి వెలుగుతాడా?

'బారాబాస్' నవల ఇదే ప్రశ్న వేస్తుంది- దీనికి సమాధానం ఏమని చెప్పగలం!

క్రైస్తవమతం కాలు నిలదొక్కుకోవడానికి, కొత్త లో బరాబాస్ ఔచిత్యదోహదం చేసింది-బరాబాస్ తిరిగి దొంగల ముఠాలో చేరాడు- ఆ తర్వాత బానిసగా అష్టకష్టాలూ పడ్డాడు- చివరిరోజుల్లో క్రీస్తు మత వ్యాప్తికి-తప్పో ఒప్పో- తనకుతోచిన మార్గంలోకృషిచేసి ప్రాణాలుకూడా అర్పించాడు. ఆ క్షణానికి అతడు క్రీస్తుని అర్థం చేసుకోలేదు. క్రీస్తు ప్రభావాన్ని గ్రోసి రాజనమా లేకపోయాడు.

అంతిమ క్షణంలో అతడు అన్ని వైపులనుంచీ కమ్ముకువస్తూన్న అంధకారంలోనికి దృష్టి సారించి- 'నీకీ ఆత్మార్పణం చేస్తున్నాను' అన్నాడు తన మనస్సును ఉద్దేశించి ఈ మాటను అన్నాడా? ఆ పరిస్థితులు మనకి రాకూడదని మన ఆకాంక్ష, రావని ఆశ కాని అలాటిపరిస్థితులు వస్తే మనమూ అతని వైఖరినే అవలంబించాలా? అవలంబిస్తామా? కాదు- తమస్సుకి కాదు- అతని జీవజ్యోతికి మన జీవితాన్ని, ఆత్మని అంకితం చేద్దాం.

'బరాబాస్' కథను చదివి, కథను గురించి ఆంధ్రీజీడ్ చెప్పిన ప్రశంసావాక్యాలు ఈ సందర్భంలో గుర్తుకు వస్తున్నాయి- "వాస్తవ జగత్తు పరుష భక్తి విశ్వాసాల తీరుతెరుపు- ఈ రెంటిని కలపడం కష్టం- కాని లాగక్కుండా, తొట్రుపడకుండా రచయిత ఈ కథని నడిపి సత్ఫలితాలు సాధించాడు. అదే ఈ కథ విశిష్టత. భరతవాక్యం చూడండి, బరాబాస్ మృత్యుసముఖంలో నిలబడి అంధకారంలోనికి దృష్టి సారించి "నీకీ నా ఆత్మార్పణం చేస్తున్నాను" అన్నాడు- తమస్సునే ఉద్దేశించి నట్లుగా- అదిచూస్తే, అతడు తమస్సునే ఉద్దేశించి మాట్లాడాడా? లేక తనకే తెలియకుండా క్రీస్తుని ఉద్దేశించే అమాటలన్నాడా- చివరకు క్రీస్తు అతన్ని తన ప్రభావానికి లోబరుచుకున్నాడా అనే సందేహం కలుగుతుంది. రచయిత కావలిసే ఈ వాక్యాన్ని ఇలా సందిగ్ధంగా నుంచాడు-

బరాబాస్ కథను నా స్మృతి పథంలో శాశ్వతంగా నిలబెట్టుకున్నాను. ఈ పుస్తకం చదివినప్రతివాడూ నేను పొందిన మహత్తరమైన అనుభూతినే పొందుతాడని నాకిశ్వాసం. హృదయాంతరాలాలనుశోధించే ఈ కథ అతిమనోజ్ఞమైనది మరుమన్నా మరపురానిది. చెరగని ముద్రగా నిలబడి పోయేది. నా కొక్కటే విచారం - స్వీడిష్ మూలగ్రంథాన్ని చదివే భాగ్యం నాకింకా కలగలేదని.

ప్రథమంగా 1952లో వెలువడిన ఆంగ్లానువాదాన్ని మాత్రమే చదివాను. అనువాదమే అయినా మూలమే ఆంగ్లమా అనిపించేటంత మనోహరంగా అనక్తి జనకంగావుంది. అనువాదమే ఇంత ఆహ్లాదకరంగా వున్నప్పుడు మాతృక ఎంత గొప్పగా వుంటుందో ఊహించుకొనవచ్చు. కథా చిత్రణలో వాస్తవికత ఉట్టిపడుతుంది. రచనలోని భావస్వాతంత్ర్యం మనని ముగ్ధుల్ని చేస్తుంది. పుస్తకం పూర్తిచేసి బల్లమీద పెట్టినా దాన్ని గురించే ఆలోచిస్తూ అలా కూర్చుండిపోతాం. ఆ కథ ప్రభావం అటువంటిది.

కథంతా చదివాక, దుఃఖ బీజాలు, అసూయాద్వేషాలకు ఆలవాలమైన ఈ లోకాన్ని, సర్వసౌఖ్య నిలయంగా, నిత్యకల్యాణంగా మార్చడానికి చిత్తశుద్ధితో చేసిన మహత్తర ప్రయత్నం ఒక్కటే చివరికి మిగిలే దనిపిస్తుంది.

ఇవాళ మీకు విభిన్న లక్షణాలు గల రెండు పుస్తకాలను గురించి చెప్పాను- ఒకటి జాతీయాభిమానాన్ని దేశభక్తినీ ఒకజాతి స్వాతంత్ర్యం కోసం సాగించిన సమరాన్ని చిత్రించింది.

రెండవది మారని ప్రపంచంలో మారే మనుష్యులమధ్య తన మహోన్నతాదర్శాల కోసం ఒక మహాత్ముడు సాగించిన పోరాటాల కథ. దేశకాలాలకు జాతి మతాలకు అతీతంగా ఒక మానవుడుపడ్డ క్షోభకథ. రెండూ రెండు కథలు. కానిరెండింటి మధ్య అంత వైరుధ్యంలేదు జాతి మించిన జాతీయ వాదానికీ, అంతర్జాతీయ వాదానికీపొత్తు కలవకపోవచ్చుగానీ, ఈ రెంటికీ వస్తుతః అంత వైరుధ్యం కనబడదు. రెండూ ఒకే నాణానికిగల బొమ్మా బొరుసూ లాటివి-

భారతీయ మహాకవి బంకించంద్రుడినీ స్వీడిష్ సారస్వతవేత్త పార్ లాగర్ క్విస్టునూ ఈఉత్తమ గ్రంథాల రచనకు ప్రేరేపించినది ఈ సత్యమే నపిస్తుంది. ఈ సత్యమే శాశ్వత బ్రహ్మాకల్ప సాధనకు ప్రాతిపదిక అవాలి.

ఆప్తమిత్రులవంటి ఈ రెండు ఉత్తమ గ్రంథాలూ నాకు కలిగించిన మహానుభూతినే ఇతరులకు కూడా కలిగించగలదని నమ్ముతున్నాను.

(ఆలిండియారేడియో సౌజన్యంతో.)

హరిజనుల ఆర్థిక సాంఘిక అభ్యున్నతి

పరస్పర సహకారానికై విజ్ఞప్తి

నిజామాబాద్, జూన్ 23

భారతీయ డిప్రెస్డ్‌క్లాసెస్ లీగ్ తెలంగాణా శాఖ మహిళా విభాగపు ఆధ్వర్యంలో ఇటీవల టౌన్‌హాలులో ఒక బహిరంగసభ జరిగినది దీనికి చాట్‌పల్లి హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు. వీరు ఈ జిల్లా భారత సేవక సమాజ కన్వీనరు.

భారతీయ డిప్రెస్డ్‌క్లాసెస్ లీగ్ మహిళా విభాగపు వర్కింగు ప్రెసిడెంట్ శ్రీమతి జె- ఎమ్. రాజమణి దేవి ఈ సభలో మాట్లాడుతూ, సంస్థలు ఆశయాలు ఆదర్శాలవివరించినారు. హరిజనులు తమ ఆర్థిక సాంఘిక సమస్యల పరిష్కారానికై పరస్పరం సహకరించుకోవాలని కోరుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు హరిజనులకు వివిధ సౌకర్యాల కల్పిస్తుండటాన్ని అభినందించారు.

శ్రీ హనుమంతరెడ్డి తమ ప్రసంగంలో విద్యావంతులగు హరిజనయువకులు ముందుకువచ్చి దేశసౌభాగ్యాన్ని పెంపొందించడంలోను హరిజనుల అభివృద్ధి పరచడంలోను కృషి చేయాలని ఈ వర్గంలో గల నిరక్షరాస్యతను దూరం చేయాలని కోరారు-

మునిసిపల్ కౌన్సిలర్ టి. నారాయణరావు గంగపుత్రి సంఘ అధ్యక్షులు బి- బాలయ్యగారలు ఈసమావేశములో ప్రసంగించారు.

నిజామాబాద్ జిల్లా సోషల్ సర్వీస్‌ఆఫీసర్ ప్రభుత్వం హరిజనులకు చేయే సౌకర్యాల కల్పిస్తున్నదీ వివరించారు- ప్రభుత్వం కెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఉద్దేశిస్తున్న స్కీములు విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ చైర్మన్ కిషన్‌దాస్ అభినందనల తెల్పారు. సమావేశాంతంలో శ్రీమతి త్రిభువనదేవి హరి కథను చెప్పినది.

భారతదేశంలో పోలిస్ రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 23

భారతదేశంలో పోలెండు అసాధారణ రాయబారిగా డాక్టర్ జూలియట్ కట్టు సూచి నియమితులయ్యారని విదేశాంగ మంత్రిత్వశాఖ నేడొక అధికార ప్రకటన చేసింది-

---

జీవిత విధాన నిర్ణయం

యువకులకు కొన్ని సలహాలు

'ఉద్యోగం పురుష లక్షణం' అన్నారు. ఇచ్చట ఉద్యోగమంటే కేవలం పొట్ట కూటికోసం చేసే పని అని భావించకూడదు. వ్యక్తి తనజీవితంలో ఒక నిర్దిష్ట విధానంతోచేసే కర్మ ఉద్యోగం- ఇదిభుక్తికొరకూఐనా కేవలం భుక్తికొరకుకాదు. దీనివెనక ప్రతివ్యక్తికి తన వ్యక్తిత్వాన్ని పెంచుకొనుటకు స్వేచ్ఛావకాశాలున్నవి. అంతేకాదు; సమాజంతో దీనికి నన్నిహిత సంబంధం ఉన్నది. మానవ సమాజంలో విభిన్నములైన అభిరుచులు ప్రవృత్తులు కలవారుంటారు. అందువల్లనే దీనిని ఒక సరళరేఖతో కాక వక్రరేఖతో పోల్చవచ్చును. మహాద్భుతమైన; యీ యంత్రాన్ని లేక కలగూరగంపను స్థూలముగా బుద్ధ్యాజీవులు శ్రామికజీవులు అను రెండువర్గాలుగా విభాగించవచ్చు. సమాజం సరిగా నడవాలంటే ఈ ద్వివిధములైన జీవులుఅవసరమే, అనగా శాస్త్రజ్ఞుడు, కళాకారుడు, ఇంజనీయర్, డాక్టర్, టీచర్, లీడర్, ప్లీడర్ ఎడిటర్ ఒక మాటలో చెప్పాలంటే అందరూ కావల్సిందే. ఈ దృష్టితో చూచినప్పుడు ప్రతి ఉద్యోగానికి అది పెద్దదయినా చిన్నదయినా ఒక సాంఘిక ప్రయోజనం తప్పక ఉండి తీరుతుంది.

ప్రతివ్యక్తి తన కార్యరంగంలో సఫలీకృతుడు కావాలని, నలుగురిలో తన మాటకు విలువ ఉండాలని సహజంగా వాంఛిస్తారు. ఇలా వాంఛించటం తప్పకాదు. దోషం అంతకంటేకాదు. ఎందువల్లనంటే నృష్ట్యాది నుండి మానవునిలో ఈ సహజేచ్ఛ కనక లేకపోతే ఇన్నిమార్పులు రాకపోయేవి. మానవుడు ఉన్నతోన్నతమైన నాగరికతా సంస్కృతుల సౌధాన్ని, సృష్టించేవాడేకాదు.

విద్యాభ్యాసాన్ని ముగించుకొని లౌకిక ప్రపంచంలో అడుగుపెట్టినప్పుడు ఏ వృత్తిని స్వీకరించాలనేది ఈనాటి యువకులెదుర్కొనే ముఖ్య సమస్య. చాలమంది మెట్రిక్యులేషన్ తరువాత చదువుకు స్వస్తిచెప్పి ఏదో ఒక ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తారు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి నుండి మొదలు ఎక్కడికివెళ్ళినా "నో వేకెన్సీ" ఈనాటి పరిస్థితి వాస్తవంగా దీనంగాఉంది: విద్యాధికులే కాని తమ సహజ అభిరుచికనుగుణమైన వృత్తిలేదు. దృఢకాయులేకాని చేసేందుకు చేతినిండా పనిలేదు. (ముఖ్యంగా ఈనాటి విద్యావంతులు ఈ విధంగా నిరుద్యోగులుగా ఉండేందుకు కారణం ఈ లోపభూయిష్ఠమైన శిక్షణ వుండటమే. అయితేవుస్తకవిజ్ఞానానికిబదులు సాంకేతిక వృత్తివిద్యలనిస్తూ వ్యక్తిని స్వయం సమృద్ధంగా తయారుచేయటంతప్ప, విద్యావంతులలో ప్రబలివున్న ఈ నిరుద్యోగ సమస్యకు మౌలికమైన పరిష్కారం వేరే లేదు. వాస్తవంగా ఈనాడు వుద్యోగావకాశాలే తక్కువ. అందులోదొరికే వుద్యోగాలలో ఎక్కువభాగం గుమస్తా వుద్యోగాలు. ఈమాత్రం వుద్యోగం దొరికినందువలన "బతుకుజీవుడా" అని సంతృప్తిపడటం తప్ప దీనిలో వ్యక్తికి తనసహజ ప్రతిభను చూపేందుకు సంపూర్ణ స్వేచ్ఛాయుత వాతావరణంకాని తన వ్యక్తిత్వ వికాసానికవకాశం కాని అగపడవు. తత్ఫలితంగా సానంగా బుద్ధ్యాజీవులలో నిరాశా, నిస్పృహలు కల్గుతున్నవి. ఇది దేశ ప్రగతికి దోహదంకాదు.

ఈనాడు చాలామంది తమ జీవితంలో విఫలమనేర ధులగుటకు ముఖ్య కారణాలు రెండు:

1. వారిలో ప్రతిభ లేకపోవుట.

2. వారు తమ అభిరుచికి అనుగుణమైన వృత్తిని స్వీకరించకపోవుట ఏ వ్యక్తి అయినప్పటికీ పుట్టగానే గొప్పవాడుకాడు. క్రమక్రమంగాగొప్పవాడవుతాడు. చరిత్రలో చిరస్థానాన్ని అలంకరిస్తున్న వ్యక్తుల జీవితాన్ని పరీక్షిస్తే వారిలోకూడా సామాన్యవ్యక్తులకుకల మేధాశక్తి ఆలోచనాశక్తి ఉందనే విషయం స్పష్టం. కావి భేదం ఇంతే: మన అందరిలోలేనిది వారిలో వున్నది. అదే పట్టుదల. ఈ పట్టుదల వల్లనే మనుష్యుడు తన జీవితంలో సఫలీకృతుడుకాగల్గుతాడు. అబ్రహం రింకనయొక్క జీవితాన్ని ఉదాహరణకు తీసుకుందాము. ఒక పేదకర్షక కుటుంబంలో పుట్టినవాడు అయినప్పటికీ తన పట్టుదల, నిశ్చయాత్మకమైన బుద్ధివల్ల అమెరికాలోని సర్వోత్కృష్టమైన అధ్యక్షపదవిని పొందగల్గాడు. జాతిపిత మహాత్మాగాంధి దక్షిణాఫ్రికాలో భారతదేశంలో ఎన్ని ఆటంకములు వచ్చినప్పటికి అచంచలమైన భక్తివిశ్వాసాలతో తాను ముందడుగు వేయటయేకాక తన దేశస్థులను స్వాతంత్ర్యంకోసం ముందుకునడిపి ఆశయసిద్ధిని పొందగల్గాడు. వారు యత్నించిన కార్యములను ధైర్యోత్సాహములతోదీక్షతోనెరవేర్చిరి- ఏకార్యరంగంలో ప్రవేశించినా దీక్షతో పట్టుదలతో ప్రయత్నించవలె సాధన వల్ల ఏవనైనా తప్పకసమకూరుతుంది పోతే ప్రవేశించిన కార్యరంగం మన యొక్క అభిరుచికి అనుకూలంగా ఉండాలి. ఈ అభిరుచి అనేది చాలా ముఖ్యముగా గమనించవల్సిన విషయం. గ్రంథపఠనమనే శిక్షణక్రింద వ్రాస్తూ అగస్టిన్‌బిర్రల్ మహాశయుడు ఇలా అన్నాడు. Never force your taste but feed it నీ అభిరుచిని కదాపి బలవంతపెట్టకు. దానినభివృద్ధి చేసుకో. మానసిక శాస్త్రజ్ఞులందరి అభిప్రాయమిదే. వ్యక్తి తన సహజాభిరుచి కనుగుణమైన కార్యరంగంలో ప్రవేశిస్తే తప్పక విజయాన్ని పొందుతాడు

ఈ విషయాన్ని స్పష్టంచేసేందుకు హెన్రీఫోర్డ్‌యొక్క జీవితము చాలా చక్కని నిదర్శనం. ఒక సాధారణ కుటుంబంలో జన్మించినవాడు హెన్రీ 4వశైశవదశనుండియాంత్రికవిషయాలపై చాలా శ్రద్ధాసక్తులుచూపేవాడు. హెన్రీ తండ్రి తనకుమారునినహజాభిరుచిగహించి తదనుగుణమైన విద్య నభ్యసించుటకుతనకుమారునికి అవకాశం కల్పించాడు. అందువల్లనే హెన్రీ గొప్పవాడు కాగలిగాడు. ఈ రోజుల్లో తల్లిదండ్రులు కుమారుని సహజ ప్రతిభ కనుగుణమైన విద్యనేర్పక పోవుటచే ప్రతిభావంతులైన వ్యక్తులు రాలేకపోవుచున్నారు.

"ఆయురన్నం ప్రయచ్ఛతి" బతికియున్నంతవరకు ఏదో రకంగా జీవిస్తాం. ఏదో రూపం

రే డి యో

హైద్రాబాద్

జూన్ 25, మంగళవారం

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 మిర్తిపాడు పిల్ల్ళ మీరాదాసు: నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 క-వా, 8-00 ఆం వా, 8.15 హిం-వా, 8-30 మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా, 8-45 రాజమణి:భజన్ గీత్, 9 00 వ్రసార సమాప్తి.

మ॥12 30మిళ్రీమాధురి(భ) 12-50 మ-వా, 1.00 మహిళా సమాజం భక్తుల విలాపం వికపాత్రాభినయం, స్త్రీల పాటలు, అక్కయ్య డైరీ, ఇష్టాగోష్ఠి, 1 30 వాదస్వరం (భ), 1-50 తె-వా, 2 00 వ్రసార సమాప్తి.

సా॥5-30 శాస్త్రీ లక్ష్మణ్ కేల్కర్, బృందం: భజన్, 5 45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 స్థానిక వ్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వాద్యగోష్ఠి, 6-30 గ్రామసీమ వచ్చే మాసానికి వ్యవసాయ దారులకు సూచనలు, గీతావళి: వసంతాశంకర్, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ గీతావళి: వసంతాశంకర్, 7-30 కవివాణి: పద్మావత్ ప్రసంగము (హిందీ) ఆర్షవ్రత శాస్త్రి, 7-45 ఆకాశవాణి పత్రికలు, 7-50 శాస్త్రీ లక్ష్మణ్ కేల్కర్, బృందం: భజన్, 8-00 మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా, 8-10 రామలింగం: సితార్, 8-30 పల్లకి సేవా వ్రబంధం సంగీతరూపకం నిర్వహణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అజంతా సంగీత రూపకము (ఉర్దూ) 10-00 మహ్మద్ సుభాన్ ఖాన్: తబ్లా. 10-10 రామలింగం: సితార్. 10-30 వ్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 వ్రసారవిశేషాలు, 6 40 భక్తిరంజని (భ-), 7-00 తె-వా, 7 15 మిర్తిపాడుపిల్ల్ళ మీరాదాసు: నాద స్వరం, 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 వ్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1 30 గానసుధ (భ), 1 40 హిం. వా, 1-50 తె. వా, 2-00 సితార్: నిలయవిద్వాంసుడు, 2-15 సారంగి: నిలయ విద్వాంసుడు, 2.30 వ్రసార సమాప్తి.

సా॥ 5-30 మిర్తిపాడు పిల్ల్ళ మీరాదాసు: నాదస్వరం, 6-00 స్థానిక వ్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? సంజీవరెండ ఆధునికగేయం, వ్యవసాయగోష్ఠి: కొబ్బరిచెట్ల పోషణ పరిచయము వ్రసంగము ఉప్పర్లలక్ష్మి నారాయణ వయొలిన్ వాద్యము (భ), చిన్నమొత్తాల వ్రణాళికలు వ్రసంగం సిహెచ్. సురక్షిణా దేవి, 7-00 తె. వా, 7- 15 గ్రామస్థుల కార్యక్రమము పురాణ కాలక్షేపం కొండూరి నరసింహం, 7.30 వయొలిన్ త్రయం: ఎ. రామస్వామి, ఎన్. సిహెచ్. కృష్ణమాచార్యులు, టి.కేశవులు మృదంగం డి. రామమోహనరావు, 9 00 ఆం-వా, 9 15 సాహిత్యనందని భ్రమరగీతలు- కావ్యపఠనము (వివిధ కావ్యములనుండి) గురుజాడ రాఘవశర్మ. 9 30 ఎ ఐ ఆర్ వాద్యబృందము, 10-00 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి, 10-30 వ్రసార సమాప్తి.

మంథెనలో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి

మంథెన, జూన్ 23

మంథెన స్థానికంలోనేగాక చుట్టు పరిసరములలోనున్న 30,35 గ్రామాలలో ఫ్లూవ్యాధికి దాదాపు 200 మందిలోనైనారు- ఇందు 50 మందికి వ్యాధి ఎక్కువగా కలదు. వ్రభుత్వం వారు ఈ వ్యాధిని గురించి ఒక్క పెద్ద పెద్ద పట్టణములకే సెలవులిచ్చినారు కాని వ్యాధి వ్యాపించిన వ్రదేశములకు సెలవులు ఇవ్వలేదు కావున వ్రభుత్వమువారు మంథెన తాలూకా పాఠశాలలకు 20 రోజుల సెలవును వ్యాధితగ్గువరకు ఇచ్చుట తగును.

(ఓ-వి)

ఇన్‌ఫ్లూయెంజా"

ఈ అంటువ్యాధి నుండి రక్షింపబడుటకు భద్రతా చర్యగా "జిందాతిలస్మాత్" ను తడవ తడవకు వాసన చూడండి. "టి" లేక పాన్‌బీడాలో దీని కొన్నిచుక్కలు వాడుడు. గొంతు మరియు వక్షముపై జిందాతిలస్మాత్ మర్దించండి.

ఈ విశ్వవ్యాప్త వ్యాధినుండి రక్షింపబడుటకు ఇట్టి సమయమున ఒక జిందాతిలస్మాత్ ఉల్లప్పుడు మీవద్ద నుంచుకొనుట గొప్ప తనము గదా?

కావున నేడే

ఒక జిందాతిలస్మాత్ సీసాను

ఏ దుకాణము నుండి యైనను పొందునపుడు నకిలీదా? నికరమైనదా? తెలిసికొని పరీక్షించుకొనండి. నకిలీ మందు కొని అనారోగ్యము పాలు గాకండి.



వ్యవసాయంలో అణుశక్తి వినియోగం - ప్రకృతి రహస్యాల పరిశోధన

—జి. సిదొరోవ్

వ్యవసాయంలో అణుశక్తిని వినియోగించడంలో సోవియట్ శాస్త్రజ్ఞులు చాల కృషిచేస్తున్నారు. వారిలో మాస్కోలోగల తిమిర్యజేవ్ వ్యవసాయ శాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రొఫెసర్ వెనిడిక్టు కొలెస్నికోవ్ చేసిన కృషి ప్రత్యేకంగా మనదృష్టి నాకర్షిస్తుంది. ప్రొఫెసర్ కొలెస్నికోవ్ అనేక సంవత్సరాలై ట్రేసర్ అణువులతో ప్రయోగాలుచేస్తూ, మంచి ఫలితాలు సాధించారు.

ఫల పోషణలో ప్రత్యేక కృషి చేస్తున్న ఈ శాస్త్రజ్ఞుని ప్రయోగశాలకు మేము వెళ్ళేము. సోవియట్ దేశంలోని వివిధ మండలాలలో పండే ఏపిల్సు, బేరిపళ్ళు, రేగుపళ్ళు, పీచెస్ ఏప్రికాట్స్, నిమ్మపళ్ళు, కమలాపళ్ళు మొదలైనవి అయన ప్రయోగశాలలో వున్నాయి. వీటిని మాకు చూపించి ప్రొఫెసర్ కొలెస్నికోవ్ ఇలా అన్నారు.

"పండ్లతోటలు అవరించుకున్న ప్రదేశం విషయంలో సోవియట్ దేశానిదే ప్రపంచంలో అగ్రస్థానం. అయినప్పటికీ సోవియట్ ప్రజలందరికీ ఏడాది పొడవునా విటమిన్‌లతోకూడిన పండ్లను సమకూర్చడానికి మనకు చాలినన్ని పళ్ళతోటలు లేవు."

తన యౌవ్వనంలో, కాలేజీ విద్య పూర్తిచేసిన తరువాత కొలెస్నికోవ్, పండ్లచెట్టు నత్తువనుగురించిన రహస్యాన్ని కనుగొనాలనే లక్ష్యం పెట్టుకున్నాడు. రష్యాలో ముఖ్యమైనవి ఏపిల్సూను. ఈ చెట్లు పండ్లు పండే కాలవ్యవధిని మార్చగలిస్తే చాల ఫలితముంటుందని ఆయన విశ్వసించారు.

ఏపిల్, బేరిపళ్ళ చెట్లకు సంవత్సరం విడిచి సంవత్సరానికొకసారి పండ్లుపండుతాయి. దీనికి కారణాలేమిటో సరిగ్గాతెలియక ఫలపోషకులు అవి తమకు వశంకాని ప్రకృతి సూత్రమని నమ్మేవారు.

అయితే, పండ్లచెట్టుయొక్క వేళ్లు చేసే పనిని అనేక సంవత్సరాలపాటు పరిశోధించిన పిమ్మట ప్రొఫెసర్ కొలెస్నికోవ్ వేరొక అభిప్రాయానికి వచ్చారు. యీ పండ్లుపండే కాలవ్యవధిని గురించిన రహస్యాన్ని ఆయన కనుగొన్నారు. యీ కాలవ్యవధిని మార్చవచ్చునని నిరూపించగలిగారు.

ఏపిల్ చెట్టుకు పళ్ళు బాగా పక్వానికి వచ్చే సమయంలోనే ఆ చెట్టు మళ్ళు మొగ్గదొడగడం ప్రారంభిస్తుంది. ఇదంతా నడివేసవిలో జరుగుతుంది కాబట్టి ఒకేసారిగా పళ్ళుపక్వానికిరావడానికీ,రాబోవుఏడాది పంటకు మొగ్గలు ఏర్పడడానికి కావలసినంత చెమ్మగాని, పోషక పదార్థాలుగాని చెట్టుకు లభించవు. అంతేకాకుండా యీ చెట్టు శీతకాలానికి అవసరమైన పోషకపదార్థాలను నిలవచేసుకోవాలి కూడాను. సోవియట్ దేశంలో శీతకాలం అతిశీఘ్రంగా వుంటుంది గదా! ఇందువల్ల పండ్లచెట్టు మొగ్గలు తొడగలేకపోతుంది. కాబట్టి మళ్ళీ పండ్లు పండడానికి మరొక ఏడాది వ్యవధి ఏర్పడుతూంది.

చెట్టుకు కావలసిన ఆహారమంతా సరియైన సమయాలలో అందించినట్లయితే అది ప్రతి ఏటా కాపునిస్తుందని కొలెస్నికోవ్ రూఢిగా చెప్పేరు. తోట పెంచడంలో ప్రత్యక్షానుభవం దీనిని ధ్రువీకరించింది. దక్షిణ ఉక్రెయిన్, క్రిమియా, మోల్డావియాలలో కొన్ని పండ్లతోటలకు సకాలంలో నీరు, ఎరువులు పెట్టడం జరిగింది. వీటిలోని చెట్లు ప్రతి ఏటా కాపునిస్తున్నాయి.

తన శిష్యుల సాయంతో ప్రొఫెసర్ కొలెస్నికోవ్, వ్యవసాయశాస్త్ర పరిషత్తు ప్రయోగ క్షేత్రాలలో ఒక పండ్లతోటను నాటేరు. అక్కడి చెట్లు ప్రతి సంవత్సరం విపరీతంగా పళ్లు కాస్తాయి. ఈ తోటలోని కొన్ని పండ్లచెట్లు యిప్పుడు సోవియటుదేశ వ్యవసాయ ప్రదర్శనంలో ప్రదర్శించబడుతున్నాయి. అవి అత్యధికంగా ప్రేక్షకుల సాకర్షిస్తున్నాయి. ఫలభరితమైన యీ చెట్లు మంచి బలమైన వేళ్లు కలిగివున్నాయని (చెట్టుకు వేళ్ళేగదా పునాది) అనుభవజ్ఞుడైన ఏ తోటమాలికైనా దానిని చూడగానే తెలుస్తుంది.

ఈ వేళ్ళను పరిశోధించడంలో ట్రేసర్ అణువులను వినియోగించడము వల్ల కొలెస్నికోవ్ ఫలపోషణలో క్రొత్త విషయాలు కనుగొనగలిగారు. పూర్వం తానూహించినవాటిలో చాలవరకు ధ్రువీకరింపబడ్డాయి, నుస్పష్టమైనాయి.

"వేళ్లు పండ్లచెట్టుకు ఆహారాన్ని అందించే గట్టి సాధనము. ఈ డ్రాయింగును చూడండి— ఇవి ఒక ఏపిల్‌చెట్టు వేళ్ళు. దానికి 40,000 వేళ్ళున్నాయి. వాటన్నిటిని ఒకదానికొకటి ముడి వేస్తే ఒక ఫర్లాంగుకుపైగా పొడవుంటుందని, అన్నారు ప్రొఫెసర్ కొలెస్నికోవ్.

మట్టిలోంచి నీటినీ, పోషకపదార్థాలనూ పీల్చుకున్నపిమ్మట వేళ్ళు వాటిని ఆకులలోకి పంపుతాయని ఒక నమ్మకంవుండేది. ట్రేసర్ అణువుల సాయంతో వేళ్ళపనిని పరిశోధించిన తరువాత కొలెస్నికోవ్, అతని సహోద్యోగులూ, వేళ్ళు స్వతంత్రంగా సుమారు 14 జీవసంబంధపదార్థాలను ఉత్పత్తిచేస్తాయనీ. ఆకులంత ముఖ్యమో వేళ్ళుకూడా అంతేముఖ్యమనీ యిటీవల నిర్ధారణచేశారు. అంతేకాకుండా వేళ్ళు కార్బన్‌డై ఆక్సైడ్‌నుపీల్చుకుని,కార్బోహైడ్రేట్‌లవణాలను విడదీసి, వాటిని ఆకులలోకి పంపుతాయి! అవిధంగా ఆకులు కార్బోహైడ్రేట్‌లను తయారుచేయడానికి తోడ్పడతాయి.

నీటినిపీల్చుకునేవి తెల్లవేళ్ళేకాని గోధుమరంగువేళ్ళుకావని యిప్పుడు రుజువైంది. ఇటువంటి సున్నితమైన వేళ్ళు ప్రతిచదరపు మిల్లిమిటరుకూ, పండ్లచెట్టుకు సుమారు 500 వరకూ వుంటాయి. అవినీటినీ, పోషకపదార్థాలనూ అల్బుమెన్‌లుగా మారుస్తాయి.

"చూశారా, అణుశక్తివల్ల మా తోటలో ఎన్ని నూతనసత్యాలు వెల్లడైనాయో" అన్నారు కొలెస్నికోవ్.

మాస్కో వ్యవసాయశాస్త్ర పరిషత్తుకుచెందిన పండ్లతోటలో శాస్త్రజ్ఞులు పండ్లచెట్ల మొదళ్ళవద్ద మట్టిలో ట్రేసర్‌ఎరువులువేసి, వాటిలోవిమూల పదార్థాలు కొమ్మలలోకి, ఆకులలోకి, పండ్లలోకి ఎలావెళ్తాయో గమనించారు. చెట్టే యీనమాచారాన్ని వారికి తెలిపింది. వారు చెట్టుఆకుకో, కొమ్మకాడకో ఒకమంచి ఫోటోగ్రాఫిక్ ప్లేటునుతగిలించి, రేడియోధార్మిక భాస్వరం, తదితర ట్రేసర్‌ఎరువులను ఫోటోతీశారు.

అవిధంగా చెట్టులో నీరూ, పోషకపదార్థాలు ఎంత వేగంతో కదులుతాయో తెలుసుకోవడం జరిగింది. నీరు గంటకు 14 మీటర్ల వేగంతోనూ, పొటాసియం, భాస్వరము గంటకు 3 నుండి 5 మీటర్ల వేగంతోనూ నడుస్తాయి; అయితే, ట్రేసర్ సూపర్‌ఫాస్ఫేటును నీటితో బాటు మట్టిలో వేస్తే యిలా జరిగింది, చెమ్మలేకుండా అది చెట్టులోనికి ప్రవేశించలేదు.

"శాస్త్రజ్ఞుని చేతులలో అణుశక్తి ఒక ప్రబల అయుధం. అతడు చెట్టు స్వభావాన్నీ, దాని జీవరహస్యాలనూ లోతుగా తరచి చూడడానికి అది తోడ్పడుతుంది. పెద్ద పంటలు పండించడానికి అలాంటి పరిశోధనలు అవసరం" అన్నారు కొలెస్నికోవ్.

సోవియటు తోటమాలీలకు ప్రొఫెసర్ కొలెస్నికోవ్ బాగా తెలుసును. వారాయన ప్రయోగశాలను సందర్శిస్తూ వుంటారు. అయన గ్రంథాలను చదువుతారు. అయన ఉపన్యాసాలను కడుశ్రద్ధగా వింటారు. ప్రొఫెసర్ కొలెస్నికోవ్ కూడా దేశంలోని సమష్టి క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకు వెళ్ళినప్పుడు తోటమాలీలమ కలుసుకుంటూ వుంటారు.

ప్రొఫెసర్ వి.కొలెస్నికోవ్ హాలెండ్ గ్రేట్ బ్రిటన్‌లలో యిచ్చిన ఉపన్యాసాలను విదేశ శాస్త్రజ్ఞులు చాల ప్రశంసించారు. అయనకు విదేశాలలో చాలమంది మిత్రులున్నారు. వారాయనతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. తమ గ్రంథాలను పంపుతూ వుంటారు. ప్రొఫెసర్ కొలెస్నికోవ్ కూడా విదేశ శాస్త్రజ్ఞులకు తన పనిని గురించి తెలియజేస్తూవుంటారు. తన గ్రంథాలనూ, వ్యాసాలనూ వారికి పంపిస్తూ వుంటారు.

గాంధీ స్మారకనిధి విరాళాలు

దరఖాస్తుల తేదీ పొడిగింపు

పటుపటు, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణము గారిట్లు వ్రాస్తున్నారు:

గాంధీ సాహిత్యం కొనుగోలు నిమిత్తం, గాంధీ స్మారక నిధి వారు గ్రంథాలయాలకు ఇవ్వదలిచిన విరాళము నిమిత్తం దరఖాస్తులు పంపువారు జులై 3 వ తేదీలోపల తప్పక చేరునట్లు దరఖాస్తులను పంపవలెను- గత సంవత్సరంలో ఈ విరాళాలను పొందనగ్రంథాలయాలకు ఈసంవత్సరము అవకాశముండునని తోచదు. కనుక వారికి దరఖాస్తు ఫారములను పంపలేదు. అవకాశము తిరిగి ఉన్నయెడల ఫారములు పంపబడును.

గోలకొండ గ్రంథాలయం

ఆత్మవేదన (గేయాలు)

శ్రీ పొట్లపల్లి రామారావుగారు అప్పుడప్పుడు వ్రాసిన గేయాలివి. వ్రచారాన్నొల్లక చిరకాలమునుండి సాహితీసేవ చేస్తున్న తెలంగాణాయువకులు శ్రీ రామారావుగారు. కవికి ఆత్మవేదన వ్రధానము. హృదయములోజరిగే భావాల రాపిడి వల్లనే ఉత్తమ రచనలు వెలువడుతుంటాయి. ఈ ఆత్మవేదనలో వ్రపంచ మానవాళి అంతా యేకకుటుంబం. రంగు, రూపు, దేశం, వేషం, భాషా, సంస్కృతి అన్న భేదాలతో పరస్పర పీడన, విద్వేషాలు, వైషమ్యాలతో ఎందుకు సతమత మవ్వాలి? సామరస్యంతో ఎందుకు మెలగకూడదు అని వ్రశ్నిస్తాడు రచయిత. కాళోజి తొలి పలుకులో నుడివినట్లు తోటి మానవునితో రామారావుకున్న ఆత్మీయతే ఈ ఆత్మవేదన ఆవిర్భావానికి మూలం. వీరి గేయరచనా పాటవానికి ఈ కుచ్చుతునకను తీసుకొనవచ్చును. చీకులబారు అన్న పుకుటంతో వ్రాసిన గేయంలో:

ఓహెూ మీరెక్కడికి
ఓ చిన్న చీకులార
ఏ సీమకు మీ రేగెద
రీతీరున బారుగట్టి?

... ...

రాయవరో ఒక నత తేక
ఇంత కట్టుదిట్టముగా
మనుజులమే నడువలేము
మరి మీ పోకడ చిత్రము.

... ...

నుడి మాన్యము లేదు మీకు
మరి ధాన్యము సమకూర్తురు
కళ్ళముకొక గింజ యైన
కాపు కొల్లలు, కొల్లలు-

... ...

ఎవడు చూపె కడు దుర్గమైన బ్రతుకు బాట మీకు?

అని వ్రశ్నిస్తాడు. మనుష్యుడు వ్రతి ఒక్క దానినుండి గ్రహించవలసినది యెంతోకలదని బోధిస్తాడు. ఇట్టి ఉత్తమగేయాలతో కూడుకొన్న దీనికి వెల రు. 1-25 నయాపైసలు

వ్రచురణ:- దేశోద్ధారక గ్రంథమాల 2844 ఇమాంబాబిదివీధి, సికింద్రాబాద్—3.

రైలుప్రయాణపు చార్జీలు

అంధులకు తుయరోగులకు సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 23

అంధులకు, క్షయరోగులకు,ప్రయాణపు ఛార్జీలు తగ్గిస్తామని, పార్లమెంటులో రైల్వేల మంత్రి గతమాసం చేసిన వ్రకటన జూలై 1 నుంచి అమలులోకి వస్తుందని రైల్వేశాఖ అధికార రీత్యా వ్రకటిస్తోంది.

ఈ తగ్గింపు ఛార్జీలు, 1, 2, 3 తరగతులలో ప్రయాణానికి వర్తిస్తాయి.

ఈ తగ్గింపుల ప్రకారం, ఒక అంధుడు ఇంకొకరి సహాయంతో ప్రయాణము చేస్తుంటే ఇద్దరికీ కలిపి ఒక మనిషి ఛార్జియే ఇవ్వవచ్చు. తను ఒక్కడే ప్రయాణిస్తుంటే మామూలు చార్జీలో నాలుగవ వంతు మాత్రమే యివ్వవచ్చు. ఏ విధంగా నయినా గాని, ఆ అంధుడు, ఒక రిజిస్టర్డు వైద్యుని వద్దనుంచి తెచ్చుకున్న సర్టిఫికెట్ చూపాలి

ఈవిధంగా, ఇంకొకరి సహాయంతో ప్రయాణంచేసే క్షయరోగి వద్దనుంచి ఇద్దరికీ కలుపుకొని ఒకమనిషి చార్జీయే తీసుకోబడుతుంది. కాని, ప్రభుత్వం గుర్తించిన క్షయఆసుపత్రులలోంచి విడుదలయి వస్తూన్నపుడుగాని, అక్కడ శేరడానికి గాని చేస్తున్న ప్రయాణాలకే ఈ తగ్గింపులు వర్తిస్తాయి. ఈ కారణాలతో ఒక్కడూ ప్రయాణం చేస్తున్న క్షయరోగి వద్దనుంచి నాలుగవ భాగంచార్జీయే వసూలు చేయబడుతుంది.

'ఫ్లూ' కారణంగా అసెంబ్లీ వాయిదా

బెంగళూరు, జూన్ 23

రాష్ట్రంలో ఫ్లూ వ్రబలత కారణంగా మైసూరు శాసనసభ నేడు వాయిదా వేయబడింది. శాసనసభ కొద్దిరోజుల సమావేశంలో అమ్మకం పన్ను బిల్లు, మోటారు స్పిరిట్ పన్ను బిల్లును ఆమోదించినది. జూలై 12 వ తేదీన తిరిగి సమావేశమవుతుంది.

బస్వాయిపల్లెలో ఆదర్శ పాఠశాల

(స్వ-వి)

మహబూబ్‌నగరం, జూన్ 23

బస్వాయిపల్లె గ్రామం, మహబూబునగరముజిల్లా, వనపర్తి తాలూకాలో చేరియున్నది. యిచ్చటి ప్రాథమిక పాఠశాల శ్రీ రామస్వామిగౌడు వ్రధానోపాధ్యాయుని కృషివలన దిన దినము అభివృద్ధిగాంచుచున్నది. గ్రామము మిక్కిలి చిన్నదైనను విద్యార్థుల సంఖ్య 75 కలదు. వ్రభుత్వముపాఠశాలకొరకు భవనముకూడ నిర్మించినది. ఉపాధ్యాయులు, విద్యార్థుల పురోభివృద్ధిని గురించి, ఎక్కువ శ్రద్ధను వ్రదర్శించుచున్నారు. బడిపిల్లలోనే గాకుండ, యితర సమయములందుకూడ, ఉపాధ్యాయులు విద్యార్థులకు, వ్రత్యేక తరగతులను తీసుకొని, విద్యబోధించుచున్నారు. పాఠశాలయందు విద్యార్థి గ్రంథాలయము, వస్తువ్రదర్శనశాల మొదలగునవి ఏర్పాటు చేయబడినది ఉపాధ్యాయుల పర్యవేక్షణలో, విద్యార్థులు గ్రామములో సంఘసేవ చేయుదురు. వ్రతి శనివారము విద్యార్థుల సమావేశము వక్తృత్వపోటీ జరుగును. పాఠశాలనుండి ఒక మాసపత్రిక వెలువరింపబడుచున్నది ఇంతేగాకుండా పాఠశాలయందు, దేశ నాయకుల జన్మదినములు, స్వాతంత్ర్య దినోత్సవము మొదలగునవి మిగుల వైభవోపేతముగ జరుపబడును. విద్యార్థులచే నాటక వ్రదర్శనములూడా జరుగుచున్నది. వ్రతిమానము పాఠశాలలో సెంటర్ క్లాసు సమావేశములు సంతృప్తికరముగా జరుపబడుచున్నవి. సెంటరు క్లాసునకు ఎనిమిది గ్రామముల ఉపాధ్యాయులందరు వచ్చెదరు. వ్రస్తుతము ఈ పాఠశాల ఒక కళాకుందిరముగా ఏర్పడినది పై పాఠశాలకు ముఖ్య పోత్సాహకులు గ్రామ వ్రజలు వీరు పాఠశాల కొరకు చెంచీలు, కుర్చీలు చేయించినారు ఎన్నో పాఠ్యపరికరములను ఆటవస్తువులను గంట, గడియారము మొదలగు వానిని కొనియిచ్చినారు. పాఠశాలకు గ్రామస్థుల సంపూర్ణ సహకారము లభించుచున్నది. ముఖ్యముగా ఆ గ్రామ వ్రముఖులైన శ్రీ యెర్రరంగారెడ్డి, జి. రంగారెడ్డి గారలు పాఠశాల పురోభివృద్ధికి మిక్కిలి తోడ్పడుచున్నారు. వైద్యనీయులు పాఠశాలకు కంపౌండు, కేయించి వెంటనే ఆ పనిని పూర్తిచేయుటకు కూడ వాగ్దానముచేసినారు. శ్రీ పెరికేటి బుర్చన్న, శ్రీ గుడిపల్లి కిష్టారెడ్డిగార్లు విద్యార్థులు ఆటలాడుకొనుటకు పాఠశాలయందు భాగములో కొంత భూమిని దానమొసగిరి.

బందరుకు గౌతులచ్చన్న డా॥ చెన్నారెడ్డిగారల రాక

పట్టణ వెనుకబడిన జాతుల మహాసభ

బందరు, జూన్ 23

ఈనెల 18వ తేదీ ఉదయం 8 గంటలకు సరస్వతి హాలులో శ్రీ గౌతులచ్చన్నగారి అధ్యక్షత క్రింద బందరు పట్టణ వెనుకబడిన జాతుల మహాసభ జరిగెను- డా॥ చెన్నారెడ్డిగారు మహాసభను ప్రారంభించారు. మురారి లక్ష్మీపతిగారు అధ్యక్షులుగను, చిలుకలపూడి వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

సాయంత్రం 5 గంటలకు శ్రీయుత అంగాం వెంకటపతిగారు (అడ్వొకేటు) తన గృహంలో పెద్ద టీ పార్టీ యిచ్చిరి.

రాత్రి 7 గంటలకు మునిసిపల్ పార్కులో శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షత క్రింద బహిరంగ సభ జరిగెను. డా॥ చెన్నారెడ్డిగారు సభను ప్రారంభించారు. అధ్యక్షులు, సభా ప్రారంభకులు మంత్రి పదవులు శాశ్వతము గావనియు, ప్రజానీకంలో వెళ్ళి తీవ్రవ్రచారం చేయాలని హెచ్చరిస్తూ ఉపన్యసించిరి.

శ్రీయుతులు కొనగళ్ళ గణపతిగారు, మురారి లక్ష్మీపతిగారు (వకీలు) కూడా సంఘం యొక్క ఉద్దేశములు, ఆదర్శాలు తెలుపుతూ ఉపన్యసించిరి.

రాత్రి 9 గంటలకు శ్రీ గణపతిగారు ఒకవిందుభోజనము ఏర్పాటు చేసిరి. దల్లపల్లి రాజాగారు, తాతాపాపయ్యగారు అంగాం వెంకటపతిగారు మున్నగునారు హాజరైరి.

శీతజ్వరనిరోధానికి చర్యలు

పూనాలోని వైద్యకళాశాలలో టీకాలమందు తయారి

న్యూఢిల్లీ, జూన్ 23

1957 మే రెండవ వారం నుంచీ శీతజ్వరం భారత దేశమందంతటా వ్యాపిస్తున్నట్లు స్పష్టమైనప్పటినుంచీ పూనాలోని సాయుధ దళాల వైద్య కళాశాలలో టీకాలమందు తయారు చేయడానికి చర్యలుతీసుకోబడ్డాయి. వ్రస్తుతం వ్రబలమైన అంటువ్యాధంగా పరిణమించిన ఈ శీతజ్వరానికి కారణమైన వైరస్‌యొక్క స్వభావం తెలియగానే వ్యాధి నిరోధానికి టీకాల మందు తయారు చేయడం వ్రారంభింపబడింది.

జూన్ 15వ తేదీనుంచి పూనాలోని సాయుధ దళాల వైద్య కళాశాలలో తయారయిన టీకాలమందు త్రివిధ బలాలకు చెందిన ముఖ్య ఉద్యోగులకు, శీతజ్వర రోగులకు సపర్యలు చేస్తున్న నర్సులకు, చికిత్స చేస్తున్న వైద్యులకు యివ్వబడుతున్నది. అయితే ఈ టీకాలు వేయించుకొన్న వారం, పదిరోజులకు గాని ఆ మందు పట్టివ్వగందున అంటువ్యాధంగా పరిణమించిన సందర్భాలలో ఈటీకాలమందు ప్రయోజనం కలిగించదు.

అమృతసర్‌లో ఫ్లూ వ్యాధి

ఇప్పటివరకు 1663 మందికి వ్యాప్తి

అమృతసర్, జూన్ 23

అమృతసర్ పట్టణంలో ఇన్‌ఫ్లుయెంజా తీవ్రంగా ఉన్నది. నిన్న 258 మందికి క్రొత్తగా ఈ వ్యాధి సోకినది. వీరు కాక మునిసిపాలిటీ దృష్టికిరాని వ్యాధిగ్రస్తులు మరికొందరు ఉన్నారని తలచబడుచున్నది.

ఈ నెల 7వ తేదీన ఈ వ్యాధి ప్రారంభమైనది మొదలు ఇంతవరకు ఫ్లూతగిలిన వారిసంఖ్య 1663 గ్రామీణ ప్రాంతాలలో ఇది ఎక్కువగా వ్యాపించలేదు.

ఒరిస్సా కమ్యూనిస్టులపై సోషలిస్టుల ఆరోపణలు

కాంగ్రెసు ప్రభుత్వంతో లాలూచి పడుతున్నారని

హైదరాబాదు, జూన్ 23

ఒరిస్సాలో కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానం ప్రజాస్వామ్య అభివృద్ధికి కంటకంగాఉన్నదని సోషలిస్టు పార్టీ విమర్శిస్తున్నది.

ఈ సందర్భంలో సోషలిస్టుపార్టీ విడుదలచేసిన ఒక ప్రకటనలో ఇలా తెలుపబడింది:

ఒరిస్సా శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న విధానం విచిత్రంగా ఉన్నది. కమ్యూనిస్టుల కాలక్షేపం ఇతర ప్రతిపక్షాల అభివృద్ధికి ఆటంకంగా ఉన్నది. కేరళలో తమపార్టీ ,ప్రభుత్వాన్ని రక్షించు కొనుటకు కేంద్రప్రభుత్వంనుండి కేరళకు తగు సహాయాన్ని యిప్పించేందుకై ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వంతో కమ్యూనిస్టులు రాజీపడినారా అని భావించడం అసహజము కానేరదు. ఒరిస్సాలో కమ్యూనిస్టులు కాంగ్రెసును బలపరుస్తూ కేరళలో తమ అస్తిత్వాన్ని కాపాడుకొనడానికి ప్రాకులాడుతున్నారు. ఒరిస్సా శాసనసభలోని సోషలిస్టు సభ్యుడు నారాయణ సాహు ఈనెల 20 వ తేదీన శాసనసభలో ప్రభుత్వ దిమాండుపై కోతతీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు కమ్యూనిస్టుసభ్యులు తొమ్మండుగురు దానిని బలపరచక తటస్థ విధానాన్ని అవలంబించడంతో ప్రభుత్వం తన పరిస్థితిని కాపాడుకొన్నది. లేనిచో వ్యవహారము ఇంకొక తీరుగా నడిచేది. కమ్యూనిస్టుపార్టీ తీరుదర్యవలన ఒరిస్సాప్రభుత్వ విద్యా విధానాన్ని సమర్థించే బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొన్నది. ప్రభుత్వ విద్యా విధానం ప్రజలకు విద్యవట్ల ఆసక్తిని కలిగించేదిగాలేదని విద్యామంత్రి స్వయంగా అంగీకరించి ఉండగా కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని బలపరచడంలో అర్థం కాన్పించుటలేదు. శ్రీ సాహు కమ్యూనిస్టుల బండారాన్ని యీ విధంగా బయటపెట్టినందుకు అరతా అభినందించవలసి ఉంది.

డెమాక్రాటిక్ యూత్‌లీగ్

ఏ రాజకీయపక్ష అనుబంధ సంస్థగా ఉండరాదని వాదన

హైద్రాబాదు, జూన్ 23

డెమోక్రాటిక్ యూత్‌లీగ్ సర్వసభ్య సమావేశంలో విద్యార్థులు మరియు యువజనుల ఉత్సవాన్ని విజయవంతం చేయుటకై కేంద్ర సన్నాహకమిటీకి పూర్తి సహకారమివ్వ నిర్ణయింపబడినది. ఈ సమావేశానికి లీగ్ అధ్యక్షులు డి. రామస్వామి అధ్యక్షత వహించారు. లీగ్ యొక్క వివిధ సబ్‌కమిటీలనుగూర్చి మెహిదీఅలీ నివేదికను సమర్పించారు. లీగ్ సభ్యుడు ముస్తఫా అలీ స్నేహ సహకార సహజీవన ప్రతిపదికపై లీగ్‌ను జాతీయమైన సంస్థగా రూపొందించాలి, ఇందుకు కొన్ని నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చారు. డెమాక్రాటిక్ యూత్ లీగ్ ఏ రాజకీయపక్షపు ప్రాబల్యానికీ లోనయిన సంస్థకాదన్న ఇది ఏ రాజకీయ పార్టీకీ అనుబంధంగా లేదని స్పష్టంచేశారు వీరు. ఇందలి సభ్యులు వ్యక్తిగతంగా ఏ రాజకీయపక్షంతో సంబంధం ఉంచుకొన్నా దానికి సంస్థతో సంబంధంలేదనీ, దాని ప్రభావం సంస్థపై ఏ రూపంలోను పడరాదని అన్నారు. జూలై ఆఖరు వారంలో హైద్రాబాదులో నిర్వహింప బ

మధ్యప్రదేశ్‌లో కలరావల్ల బీభత్సం

గడిచిన రెండునెలల నుండి వ్యాధివ్యాప్తి, 200 మందికి చావు

ఇందోర్, జూన్ 23

గడచిన రెండు నెలల్లో మధ్యప్రదేశులో దాదాపు రెండువందలమంది కలరా వాతపడి మరణించారు. కలరా బేతుల్, మాండ్లా, దామోజిల్లాలందు వ్యాపించినది. గడచిన పక్షంలోనే ఈ జిల్లాలందు దాదాపు 70 మంది చనిపోయారు. గడచిన నెల రేవా, శాంతా, భర్గార్ జిల్లాలలో ఈ వ్యాధి వ్యాపించి వరుసగా 58,31,25 మందిని పొట్టపెట్టుకున్నది.

రాష్ట్రప్రభుత్వ అధికారులు కలరాకు వ్యతిరేకంగా ఇనాకులేషన్‌ను ఇస్తున్నారు. డి.డి.టి. చల్లుట ఇతర వ్యాధినిరోధక కార్యకలాపాలు కొనసాగుతూనే ఉన్నవి. ఇంతవరకు ఈ వ్యాధి ఈ రాష్ట్రంలో 200 మందికి సోకినది,

అమెరికా నుండి స్వయముగా మన ఆయుధాలు

స్వీకరణకు నార్వే పార్లమెంటు సమ్మతి

ఆస్లో, జూన్ 23

రక్షణ అవసరాలకై స్వయంగా మన ఆయుధాల అమెరికానుండి స్వీకరించుటకు నార్వే ప్రభుత్వంగీసుకొన్న నిర్ణయాన్ని నిన్న ఆ దేశపు పార్లమెంటు ధృవీకరించినది. ఈ ధృవీకరణను ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు ఒక సోషలిస్టు మాత్రమే వ్యతిరేకించారు.

కంపెనీల వాటాల బదిలీ

నిబంధనలను వివరించే కరపత్రం ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 23

పబ్లిక్ కంపెనీగానీ, ప్రైవేటు కంపెనీగానీ, తమ వాటాలను బదిలీ చేసి, ఆ బదిలీ రిజిస్టరు చేయ నిరాకరించినప్పుడు, అందుకై కేంద్రప్రభుత్వానికి కంపెనీల చట్టం 1956 లో 111 వ విభాగం క్రింద ఏ విధంగా దరఖాస్తు పెట్టుకోవాలో తెలియజేస్తూ భారత ప్రభుత్వం గత సెప్టెంబరులో ఒక ప్రకటన చేసింది. ఇప్పుడు ఆ పద్ధతిని వివరించే కరపత్రమొకటి భారత ప్రభుత్వంచే ప్రచురించబడింది.

ఇందుకు సంబంధించిన నిబంధనలన్నీ అందులో పొందుపరచబడ్డాయి. యిక పైన ప్రభుత్వానికి వచ్చే అప్పీళ్ళన్నీ యీ నిబంధనలు సూచించిన ప్రకారమే ఉండాలి.

ఈ కరపత్రం ప్రతి ఖరీదు 12 నయాపైసలు. ఢిల్లీలోని ప్రభుత్వ ప్రచురణలశాఖ మేనేజరుకుగానీ, లేదా ఆ శాఖ తరపున పనిచేసే స్థానిక పుస్తక విక్రేతలవద్ద నుంచిగానీ ఆ కరపత్రాన్ని తెప్పించుకోవచ్చును.

సూయస్ కాల్వలో నౌకమునుక

పోర్ట్ సయ్యద్, జూన్ 23

సూయజ్ కాల్వలో నెదర్లాండ్ నౌక 'సిజ్‌జాక్' మునిగిపోయినది. ఈ వారం మునిగిన నౌకలలో ఇది మూడవది. ఇది తిరిగి పైకి తీయబడలదు.

శిరోజములకు ఉపయోగమైనది.

★ గుల్బహార్ ★ తలనూనె

ప్రతి చోట దొరుకును.

తయారు చేయువారు:

గుల్బహార్ కంపెని.

బ్రాంచీలు: మోజంజాహి మార్కెట్, హైదరాబాద్. ఫోన్: 5076
అఫ్‌జల్‌గంజ్, హైదరాబాద్. ఫోన్: 5027.
హన్మకొండ, జిల్లా వరంగల్ (R. P.)

టెండర్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ, హైదరాబాదు నగర సర్కిల్‌కు వివిధ కెపాసిటీలుగల విద్యుచ్ఛక్తి ట్రాన్స్ఫార్మర్లు సప్లయిచేయుటకై సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దిగువ అధికారికి జులై 19 వ తేదీ 3 గంటలలోగానీ అంతకుముందుగానీ చేరునట్లు పంపవలెను. టెండర్లు 1957 జూలై 22 వ తేదీ సా॥ 4 గంటలకు తెరువబడును.

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ స్టోర్సు సూపరింటెండెంటు కార్యాలయంలో ట్రాన్స్ఫార్మర్ల వివరాల జాబితా ఒక్కొక్కటి రు. 2 లు చెల్లించి, ఆఫీసు పనివేళలు చేతలలో పొందవచ్చును.

సం. యస్. భవనాని,
సూపరింటెండింగ్ ఇంజనీరు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ
హైదరాబాదు నగర సర్కిల్
హైదరాబాదు- ఆం. ప్ర.

ఒక క్షణములో

* టైమ్ * తేదీ * రోజు

తెలుసుకొనుటకు.

క్యాలెండర్ వాచ్ కొనండి.

ఆషా వాచ్ కంపెని.

ఆబిడ్ రోడ్ హైదరాబాదు.

ఫోన్: 5518.

(K. P)

Edited Printed & Published by N. Narottam Reddy M. A Forthe Golkonda Patrika ted at the Golkonda Press Hyderabad

ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్

జూలై 6, 7 తేదీలందు విస్తృత సమావేశం

హైదరాబాద్, జూన్ 23

గత నాల్గు సంవత్సరాలనుండి యావద్భారతంలో సాగుచున్న ఉపాధ్యాయ ఉద్యమం ఫలితంగా ప్రాథమికోపాధ్యాయుల వేతనాభివృద్ధి సమస్య కేంద్రప్రభుత్వ పెద్దల దృష్టిని ఆకర్షించిందనుట యథార్థం. అందువలననే హయ్యర్ గ్రేడు టీచరుకు 40 రూలు సెకండరీ గ్రేడు టీచరుకు 50 రూ.లకుతక్కువగాని జీతాలుండాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి వాటిని వెంటనే అమలు జరుపాలని అన్ని రాష్ట్రప్రభుత్వాలకు సూచనలు పంపటం, దీనికయ్యే అదనపు ఖర్చులో సగం తాను భరిస్తానని కూడా ముందుకు రావటం జరిగింది. కేంద్రప్రభుత్వపు యీ సూచనలను దాదాపు అన్ని రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించి అమలు పరుస్తున్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమాత్రం యింతవరకు వలకుండా వుంది.

ఆంధ్రలో కూడా ఉపాధ్యాయులు తమ వేతనాల పెంపుదలకొరకు ముఖ్యంగా గత సంవత్సరంనుండి మహజర్లు, డిప్యుటేషన్లు, బహిరంగ సభలు, టెలిగ్రాములు, నిరశనవ్రతాలు మొదలగు చట్టబద్ధమైన, శాంతియుతమైన, పద్ధతులద్వారా ఎడతెగని ఆందోళన సాగిస్తున్న విషయం తమకు తెలియనిదికాదు. అయినా వేతనాలను పెంచేవిషయం పరిశీలనలో వుందని పదే పదే ప్రకటనలు చేస్తూనే మన ప్రభుత్వం కాలం దాటవేస్తోంది.

వేతనాలను పెంచలేదు సరికదా ఉపాధ్యాయుల నిరుద్యోగానికి, విద్యాస్థాయి పడిపోవుటకు దారితీసే 25 సరాసరి హాజరు నిబంధనను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు జరుపుతోంది. ఈ నాడు ఎయిడెడ్ పాఠశాలలు 25 లోకల్ బోర్డు పాఠశాలలు 40 సరాసరి హాజరు చూపించాలి. టీచర్ల సంఖ్యను మరింత తగ్గించేందుకే దీన్ని అమలు జరుపుతున్నామని గౌ॥ విద్యామంత్రిగారు ఖండితంగా చెప్పేశారు.

ఉపాధ్యాయ ఉద్యమాన్ని విచ్ఛిన్నంచేసేదృష్టితో రాజ్యాంగ చట్టానికి వ్యతిరేకంగా, మద్రాసు హైకోర్టు తీర్పుకు విరుద్ధంగా సంఘస్వాతంత్ర్యాన్ని హరించే 2180 జి. ఓను ప్రభుత్వం జారీచేయటం జరిగింది.

ఉపాధ్యాయుల ఆర్థికపరిస్థితిఆనాటికానాడు విషమిస్తోంది. అనుదినం పెరుగుతూవుండే ధరలవల్ల కుటుంబపోషణ భారంగా వుంది. ఒకవైపు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉద్యోగాల కొరకు ఎదురు చూస్తుంటే మరొకవంక వున్నఉద్యోగాలు కోల్పోయిన కోల్పోతున్న అభాగ్యసోదరులు ఆందోళన చెందుతున్నారు. కష్టాలతో కుమిలిపోతున్నహృదయాలను మరింత గాయపరచే విధంగా గౌ॥ విద్యాశాఖ మంత్రిగారు ఉపాధ్యాయ ఉద్యమంపట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారు.

యిట్టి పరిస్థితులలో ఉపాధ్యాయుల కర్తవ్యం ప్రాథమిక విద్యావ్యాప్తి ఉపాధ్యాయుల వేతనాభివృద్ధి సంఘ స్వాతంత్ర్యం మున్నగు అంశాలగూర్చి చర్చించి నిర్ణయాలు తీసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ విస్తృత సమావేశం 1957 జూలై 6,7 తేదీలందు హైదరాబాదులో (వైశ్యహాస్టలు బిల్డింగ్సు, కాచిగూడా స్టేషన్ రోడ్డు) జరుపుటకు నిశ్చయించినది.

అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు

పెరుగనందుననే ధరల పెరుగుదల అని శ్రీ దేశ్‌ముఖ్

మిరాజ్, జూన్ 23

నేనే కేంద్రప్రభుత్వఆర్థికమంత్రిగా ఉన్నట్టయితే లోటుబడ్జెటును సిద్ధం చేయుటకు ముందు బాగా ఆలోచించి ఉండేవాడిని అని మాజీ ఆర్థికమంత్రి సి.డి. దేశ్‌ముఖ్ అన్నారు. నిన్న ఇక్కడ వెల్లింగ్‌డన్ మరియు ఇంజనీరింగ్ కళాశాలలవిద్యార్థులు ప్రారంభించిన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ సందర్భంలో ప్రసంగిస్తూ వీరు పై విధంగా అన్నారు. ధరలలో పెరుగుదల మన అవసరాలకు తగినట్టుగా ఉత్పత్తులు పెరుగుటలేదని స్పష్టంచేస్తున్నదని వీరు పేర్కొన్నారు.

ఈ రెండవ ప్రణాళికకు విదేశీ ద్రవ్యపుకొరత అధికంగా ఉన్నదని ప్రణాళికా వ్యయం పెరిగినదని తగిన వివరాలు లేకపోవుటవల్ల ఇట్టి పరిస్థితులు ఏర్పడుతున్నవని శ్రీ దేశ్‌ముఖ్ అభిప్రాయపడినారు. ప్రజలపై పన్నులభారం పెరుగుతున్నదని సూచించారు.

కర్నాటక సాహిత్య మందిర

వార్షిక సర్వసభ్య సమావేశం జూలై

లింగంపల్లిలోని మందిర్ ఆవరణలో 30వ తేదీ సాయంత్రం 6-30 లకు జరుగుతుంది-

ఇంజనీరింగ్ రంగంలో నిరుద్యోగ పరిస్థితి

ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ జనరల్ పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 23

ఉపాధి కల్పన కార్యాలయంలో మార్చి 31-1957 తేదీకి రిజిస్టరయిన ఇంజనీరింగు పట్టభద్రుల యొక్క, డిప్లొమా చారుల యొక్క నిరుద్యోగ పరిస్థితినిగురించి ఉపాధి కల్పన శాఖ డైరెక్టరేట్ జనరల్ పరిశీలన జరిపారు. నూటికి 88 మంది ఇంజనీరింగు పట్టభద్రులూ, నూటికి 90 వంతు ఇంజనీరింగు డిప్లొమా దారులూ మైసూరు. పశ్చిమ బెంగాల్, బొంబాయి, ఢిల్లీ మద్రాసు రాష్ట్రాలలో ఉన్నట్లు తెలిసింది. వీరిలో చాలా మంది శిక్షణ పొందిన ఇంజనీరింగ్ శాఖలు, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ శాఖలు. ఈ పరిశీలన ఫలితంగా, ఉపాధి కల్పన కార్యాలయం లైఫ్ రిజిస్టరు లోని నిరుద్యోగుల సంఖ్య సెప్టెంబరు 1956 న 690 మందినుంచి, 1957 మార్చి నెలాఖరున 854 దాకా తగ్గిందని తెలిసింది. ఈ పట్టభద్రుల్లో నూటికి 47 మంది శిక్షణ పొందనివారు, నూటికి 87 మంది శిక్షణకాలంలో జీతంలేని పద్ధతి ఉద్యోగాలలో పనిచేసి అనుభవం గడించుకున్నవారు. నూటికి తొమ్మిదిమంది రెండేళ్ళపైన అనుభవం గలవారు వీరిలో నూటికి 75 వంతు ఒక ఏడాది కాలంమాత్రమే ఉద్యోగాలు చెలుకోవలసి వచ్చింది. నూటికి ఆరవ వంతు రెండేళ్ళపైగా నిరుద్యోగులుగానే వుండిపోయారు. నెలకి కనీసం 200,300 రూపాయల జీతం వుండే ఉద్యోగాలు కావాలన్నవారు నూటికి 66 మంది. నూటికి 24 మంది, మూడొందల రూపాయలపైగా వుండే ఉద్యోగాలే కావాలన్నారు. పట్టభద్రుల విషయంలోలాగే ఇంజనీరింగు డిప్లొమాదారుల్లో నిరుద్యోగుల సంఖ్య సెప్టెంబరు 1956 న వున్న 718 నుంచి, 1957 మార్చి నెలాఖరుకి 459 దాకా తగ్గింది. వీరిలో నూటికి 65 వంతు ఏ విధంగానూ వుద్యోగానుభవంలేనివారు, 22 వంతు వుద్యోగంచేస్తూ శిక్షణ కాలంలో జీతంలేని ఏర్పాట్ల అనుభవం పొందినవారు, పదోవంతు రెండేళ్ళపైన అనుభవంగలవారు, వీరిలో నూటికి 62 మంది పదాదిపాటూ, 18 మంది రెండేళ్ల పైనా ఉద్యోగాన్వేషణ చేయవలసి వచ్చింది. నూటికి 26 మందిపైగా డిప్లొమాదారులు నెలకి నూరు రూపాయిలు లేక అంతకు తక్కువ జీతం ఉన్న ఉద్యోగాలకైనా సిద్ధపడ్డారు. వీరిలో చాలా మట్టుకు అనుభవంలేనివారే, నూటికి 57 వంతు నెలకినూరు, రెండొందల జీతం వున్న ఉద్యోగాలు కావాలన్నారు. రెండేళ్ళపైన అనుభవం ఉన్నకొద్ది మంది మాత్రం కనీసం మూడొందల రూపాయలు వచ్చే ఉద్యోగాలకి గాని సిద్ధపడలేదు.

సైనిక పాఠశాలకు విద్యార్థుల నిర్ణయం

1957 సెప్టెంబరు 8వ తేదీన పరీక్షలు

న్యూఢిల్లీ, జూన్ 23

సైనిక పాఠశాల (పూర్వపు ప్రిన్స్ ఆఫ్ వేల్సు మిలటరీ కళాశాల)లో శిక్షణ పొందే నిమిత్తం అభ్యర్థులను నిర్ణయించేందుకుగాను వివిధ కేంద్రాలలో 1957 సెప్టెంబరు 8 వ తేదీన పరీక్షలు జరుగుతాయని రక్షణ మంత్రిత్వశాఖ నేడొక అధికార ప్రకటన చేసింది. వ్రాతపరీక్ష, మౌఖిక పరీక్షలు రెంటిలోనూ నెగ్గిన అభ్యర్థులు సైనిక ఆసుపత్రిలో వైద్యపరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్షను కూడా దాటిన విద్యార్థులకు సైనిక కళాశాలలో ప్రవేశం లభిస్తుంది.

అభ్యర్థులు తమ దరఖాస్తులను (రెండెసి ప్రతులు) 1957 ఆగస్టు 1వ తేదీలోగా అందేటట్లు తమతమ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి. 1958 జనవరి 10వ తేదీన అభ్యర్థుల వయస్సు 11 ఏళ్లకు తగ్గరాదు. 12ఏళ్లకు మించరాదు, వయఃపరిమితులు సడలించబడవు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలనూ, దరఖాస్తుఫారాలనూ తమ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకుగానీ, డెహ్రాడూన్‌లోని సైనిక పాఠశాల ప్రిన్సిపాలుకుగాని వ్రాసిపొందవచ్చును.

నేపాల్ రాజు మహేంద్ర జన్మదినం

వందమంది ఖైదీల విడుదల

ఖాట్మండూ, జూన్ 23

నేపాల్ రాజు మహేంద్ర జన్మదినోత్సవ సందర్భంలో నిన్న స్వల్ప కాలిక శిక్షల అనుభవిస్తున్న దాదాపు వందమంది ఖైదీలు నేపాలు జైళ్ల నుండి విడుదల చేయబడినారు. ఇంకా ఈసందర్భంలో దాదాపు వందమందికి విరుదులు ఇవ్వబడినవి. ఖాట్మండూ పట్టణంలో రాజు జన్మదినోత్సవ వేడుకలందు ప్రజలు పాల్గొన్నారు. మందిరాలలో ప్రార్థనలు జరిగినవి.

హైదరాబాద్ నగరంలో ద్రాక్షపండ్ల పరిశ్రమ

అభివృద్ధి పరచుటకు సంఘ స్థాపన

హైదరాబాద్, జూన్ 23

ఆంధ్ర ప్రదేశ్‌లో ద్రాక్ష పరిశ్రమను పెంపొందించుటకై కొందరు ప్రముఖ వ్యవసాయ నిపుణుల సహకారంతో ఒక సంఘం స్థాపించబడినదానిలో హైదరాబాద్‌లోని పెద్ద ద్రాక్షపండ్ల ఉత్పత్తిదారులు సభ్యులుగా చేర్చుకొనబడినారు. ఈ సంస్థ హైదరాబాద్ ద్రాక్ష పరిశ్రమ సంఘంగా వ్యవహరించబడుతుంది. దీని సభ్యత్వ రుసుము ఒక రూపాయి. అన్ని రకాల ద్రాక్షపండ్లు ముఖ్యంగా అనాబెషాహి రకమును అభివృద్ధిపరచుట ఈ సొసైటీ ఆశయము. ఇందుకు అవసరమైన రసాయనిక తదితర ఎరువుల సంపాదించుట. పంటకాలములో అవసర సహాయముచేయుట సాంకేతిక సలహాలిచ్చుట మున్నగు పనుల ఇది నిర్వర్తింపగలదు.

ప్రతి నెల మొదటివారం సొసైటి సమావేశం జరుపబడి సభ్యులు ద్రాక్ష వ్యవసాయాన్ని గూర్చి పరస్పరం తమ అభిప్రాయాల అనుభవాల తెల్పుకొంటారు.

ఈ సంఘ కార్యదర్శి శంకరపల్లె వీరు ప్రఖ్యాత వ్యవసాయదారు పండ్ల తోటల పెంచువారు, సుల్తాన్ బజారు ప్రతాపగిర్జి కోఠీలోగల ఈ సంఘ కార్యాలయంనుండి వలయువారు అధిక వివరాల పొందవచ్చును.

నౌకా నిర్మాణంలో అనుభవ శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 23

నౌకా నిర్మాణంలో ఒక భారతీయ విద్యార్థికి 6 లగాయతు 8 మాసాల పాటు అనుభవశిక్షణ గరపడానికి నెదర్లాండ్సులో ఒక నౌకా నిర్మాణసంస్థ వారు అంగీకరించారు. 1956 లేదా 57లో మెకానికల్, సివిల్, మెరైన్, నౌకా నిర్మాణం ఇంజనీరింగుశాఖల్లో కనీసం ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన పట్టభద్రులందరూ దరఖాస్తు పెట్టుకోవచ్చు. జులై 6వ తేది నాటికి వీరి వయస్సు 25 సంవత్సరాలకు మించి వుండరాదు. 6 మాసాలకుమించి అనుభవం వుండరాదు. శిక్షణ కాలంలో నెలకు 250 రూపాయలు ఆసంస్థవారు వేతనమిస్తారు. రాకపోకల ఖర్చుతో సహా వ్యయం అంతనీ అభ్యర్థే భరించాలి. ఇందుకు సంబంధించిన ఇతర వివరాలన్నీ, దరఖాస్తు ఫారమును, స్కాలర్‌షిప్స్ డివిజన్ (ఎస్.9) మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సైంటిఫిక్ రిసెర్చ్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ, అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చు. దరఖాస్తులను జులై 6వ తేదీలోగా పంపించవలయును.

ఢిల్లీలో మురికివాడల నిర్మూలనం

న్యూఢిల్లీ, జూన్ 23

జమునా బజార్ ప్రాంతంలో బాటల పక్కన, పేవ్‌మెంట్లమీదఉండే వారిని అక్కడనుంచి పంపేసి ఆ ప్రాంతం శుభ్రంగా ఉంచడానికి నిర్ణయించబడింది.

వీరు ఉండటానికి ఢిల్లీ అభివృద్ధి సంఘం జిల్మిలా, షాదారా, కిలోక్రి లలో మొత్తం 1600 ఇళ్ళునిర్మించింది.

స్టర్లింగ్ ప్రాంత నిల్వల పెరుగుదల

లండన్, జూన్ 23

స్టర్లింగ్ ప్రాంత బంగారం, డాలర్ నిల్వలందు మే మాసంలో 25 మిలియన్ డాలర్ల పెరుగుదల వచ్చి ఆమాసాంతానికి అవి మొత్తం 2345 మిలియన్ డాలర్లు ఉన్నాయి. ఏప్రిల్ నెలకు సంబంధించి యూరోపియన్ పేమెంట్స్ యూనియన్‌నుంచి 34 మిలియన్ డాలర్లు వచ్చినాయి. యూనియన్ ఋణదాతలకు 3 మిలియన్ డాలర్లు చెల్లించబడింది. మే నెలకు సంబంధించి యూరోపియన్ పేమెంట్స్ యూనియన్‌తో బ్రిటన్‌కు 7 మిలియన్ పౌండ్లలోటు ఉన్నదని యూనియన్ యొక్క తాత్కాలిక అంచనా చూపించుచున్నది- దీని జూన్ నెలలో పరిస్కారం చెయ్యవలసి యున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 23

1957 జనవరిలో 765 ప్రభుత్వ విద్యుచ్ఛక్తి కర్మాగారాల్లో 86 కోట్ల 67 లక్షల కిలోవాటు గంటల విద్యుచ్ఛక్తి వుత్పత్తి చేయబడింది. 1956 డిసెంబరులో విద్యుచ్ఛక్తి వుత్పత్తి మొత్తంఆంధ్రప్రదేశంలో రేణిగుంట మార్కాపురంలోను కేరళలోని కాసర్ గోడవద్ద, మధ్యప్రదేశ్‌లోని భిలాయ్‌వద్ద విద్యుచ్ఛక్తి వుత్పత్తి క్రొత్తగా ప్రారంభమయింది.

పి. అండ్, టి. సమ్మె పిలుపు

హైదరాబాదు సర్కిల్ పనివారల సంసిద్ధత

హైదరాబాద్, జూన్ 23

గాలిగూడా టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో ఈ నెల 14 మరియు 20వ తేదీలందు అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ లైన్‌స్టాఫ్ మరియు గాల్వనతరగతి హైదరాబాదు సర్కిల్ అత్యవసర సమావేశం జరిగి పి అండ్- టి- ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ సమ్మె తీర్మానంపై సవివరంగా చర్చ జరిగినది. ఈ ప్రత్యక్షచర్యను సమావేశం ఏకగ్రీవంగా బలపరచుతూ కేంద్రసంస్థ సమ్మె పిలుపును ఎప్పుడు ఇచ్చినా అప్పుడు ఈ సర్కిల్ దానిని అమలు పరచుటకు సంసిద్ధంగా ఉన్నదని స్పష్టం చేయబడినది-

మిరియాల గూడెం తాలూకా వైద్యమండలి సమావేశం

మిర్యాలగూడెం, జూన్ 23

16 వ తేదీన పైమండలి సర్వసభ్య సమావేశం వైద్య శ్రీ యాదగిరి రాయ్‌గారి అధ్యక్షతన జరుపబడింది. జాతీయ గీతముతో సమావేశము ప్రారంభం చేయడమైనది. గతంలో నిర్వహింపబడిన విశేషాల కార్యదర్శి వివరించారు. తాలూకా మండలి నిబంధనావళిలో కార్యదర్శి ప్రవేశపెట్టిన కొన్ని సవరణలు ఆమోదింపబడెను.

ప్రత్యేకాహ్వానముపై దయచేసిన హెల్తు ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రామావుగారు ఆయుర్వేద వైద్యుల సాధక బాధకములగురించి ఉపన్యసించిరి.

ఆయుర్వేద వైద్యులు వైజ్ఞానికంగా అభివృద్ధి చెందవలసిన భావి కార్యక్రమమును గురించి వైద్య శ్రీ తె. రంగరాజు, డి. పాండురంగస్వామి, సోమయ్య, భగవాన్‌గార్లు ఉపన్యసించిరి.

ఆయుర్వేద హోమ్యో రిజిస్ట్రేషన్ బోర్డువారు వెంటనే వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రారంభించివలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. ఇన్‌ఫ్లూయెంజా, మశూచి, వగైరా అంటువ్యాధులకు ఉచిత చికిత్సచేయుటకు తీర్మానించడమైనది. ఫొటో తేసిటి విందు కార్యక్రమాలతో కార్యదర్శిగారి అభినందనములతో సభ ముగింపు చేయబడెను.

సబ్బులు, ముఖరాగాల తయారీల చట్టం

విశదీకరణ

న్యూఢిల్లీ, జూన్ 23

1955 సబ్బులు, ముఖరాగాల తయ్యారీ (ఎక్సైజు సుంకాలు) చట్టం (మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రిపరేషన్ యాక్టు) కాని నియమావళి, ఎవరెవరికి ఏయే సందర్భాలలో వర్తిస్తుందో అందరికీ తెలిసేటట్లు విశదీకరించబడింది.

ఉద్దిష్ట గోదాములు ఎక్కడ వుండాలో, ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి ఉత్పత్తి రవాణా ఎపుడెపుడు సాగాలో, ఎక్సైజు సుంకం ఎపుడు చెల్లించాలో, ప్రూఫ్ గాలన్ ఒక్కంటికి 5 రూ.లు చొప్పున సుంకం ఉండే అపరిమిత మైన తయ్యారీలు ఏయే తరగతులకు చెందుతాయో, ఏప్రిల్‌లో వచ్చిన కొత్త నియమాల తరవాతి కాలంలోనూ, ముందుకాలంలోనూ అయిన తయ్యారీలు ఏ తరగతిలోకి వస్తాయో, ఈ లాంటి విషయాలను గురించి కొన్ని సందేహాలూ, పొరపాటు అభిప్రాయాలూ ఉన్నట్టు తెలిసింది.

ఈ చట్టానికి సంబంధించిన ముఖ్య నియమావళిని విశదీకరిస్తూ పొందుపరచిన పత్రాలు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడ్డాయి. చట్టాన్ని గురించిన సందేహాలన్నీ ఆయా ప్రభుత్వాల ద్వారా నివృత్తి చేయనుకోవచ్చును.

సట్టావ్యాపారం, కల్లు అమ్మకం

పోలీసులచే ఆర్గురి అరెస్టు

హైదరాబాద్, జూన్ 23

సుల్తాన్ బజారు పోలీసు అసిస్టెంటు పోలీసు కమిషనర్ వి. పెద్దారెడ్డి ఆదేశాన్ని అనుసరించి ఖుత్బీగూడా పంపీర్ బాగ్ ప్రాంతములందు అక్రమంగా కల్లు అమ్ముతున్న నేరానికి ఇరువురిని అరెస్టుచేశారు. అమెరికన్ సట్టా జూదాన్ని ఆడుచున్న నలుగురిని ఇసామియా బజారులోసులాన్ బజారు పోలీసు అరెస్టుచేసినది.

జులై మొదటి వారం నుండి మన్ కామిరా మిల్లత్ వర్కింగు శిక్షణ శిబిరాన్ని హైదరాబాద్ నగరంలో నిర్వహింపగలదు-

మాస్కోకు మహారాష్ట్ర ఫుట్‌బాల్ జట్టు

ప్రపంచ యువజనోత్సవాలలో పాల్గొనేందుకు

పూనా, జూన్ 23

జులై 28 నుండి మాస్కోలో ప్రారంభం కాగల ప్రపంచ యువజనోత్సవాలలో పాల్గొనుటకు మహారాష్ట్ర ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఒక టీమును పంపుతున్నది. ఈ ఉత్సవాలకు భారతదేశంనుండి పంపబడుచున్న టీము ఇది ఒక్కటే, ఇందు ఇతర రాష్ట్రాల ఆటగాండ్రు గూడా చేర్చుకొనబడగలరని త్వరలోనే ట్రయల్స్ ప్రారంభం కాగలవని తెలుపబడుచున్నది.

అధిక పన్నుల భారాన్ని నిరసిస్తూ రేపే సాధారణ సమ్మె

నేటి రాత్రి నేటి రాత్రి

అన్నపూర్ణ వారి

దొంగ రాముడు

[తెలుగు]

నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, జమున, ఆర్. నాగేశ్వరరావు.

సాగర్ టాకీస్ హైదరాబాదు.

(Trupix) ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్ విడుదల.

16 వ మహత్తర వారము.

గురుదత్ వారి "ప్యాస"

తారలు: గురుదత్, మాలాసిన్హా, జానివాకర్, రహమాన్, మరియు వహీదా రెహమాన్.

దర్శకత్వం: గురుదత్ సంగీతం: ఎస్. డి. బర్మన్

జమ్ ఖుద్ అజంతా

హైదరాబాదు, సికింద్రాబాదు

మరియు లక్ష్మి నాందేడ్.

పిక్చర్ ప్యాలెస్- నిజామాబాద్.

Trupix రూపమ్ పిక్చర్స్ విడుదల.

14 వ మహత్తర వారము

అంజలి పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

తారాగణం:- అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, సూర్యకళ, గుమ్మడి.

కమల్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్.

ప్రభాత్- నిజామాబాదు. హనుమాన్- రాయ్‌చూరు,

ప్రభాత్- ఖమ్మం.

Trupix ఫ్రమియారిలీజ్.

6వ మహత్తర సంయుక్త వారము

శ్రీ ధనశాయ్ ఫిలిమ్స్ వారి

జీవన జ్యోతి

(తెలుగు)

తా॥ జానకి, జగ్గయ్య, గిరిజ, రేలంగి, గుమ్మడి, చదలవాడ.

చిత్ర క్రిష్ణ రహత్

సికింద్రాబాదు హైదరాబాదు హైదరాబాద్

చౌదరి వరంగల్

(Cima) నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.